

నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
15 డిసెంబరు
2023
పేజీలు 16

ప్రకాశం
బాపట్ల


# ఊరు, పేరు తెలియని ఇన్‌ఛార్జి?!

**నియోజకవర్గ ప్రజలేమైనా గొర్రెలా..**
**దుష్టశక్తుల వలనే అద్దంకిలో ఈ పరిస్థితికి కారణం**
**సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని విషయాలు తెలుసు**
**నిరాశ చెందవద్దు.. చివరి నిమిషయంలో ఏదైనా జరగొచ్చు**
**నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశా**
**సహకరించిన నాయకుల కష్టాన్ని జగన్‌కు వివరిస్తా**
**కృష్ణచైతన్యకు అండగా ఉంటామంటున్న క్యాడర్**
**ఇన్‌చార్జ్ మార్పుపై సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గరటయ్య, కృష్ణచైతన్య**







సూర్యప్రతినిధి, ఒంగోలు

ఊరు పేరు తెలియని వ్యక్తి ఇన్‌ఛార్జా.. జగన్‌కు తెలిసిన దుష్టశక్తుల వలన ఈ పరిస్థితి.. ప్రజలు ఏమైనా గొర్రెలా?.. కుల ప్రస్తావన తెస్తున్నారు.. ఎవరు అధైర్యపడకండి చివరిలో ఏదైనా జరగవచ్చు.. టిక్కెట్ ఇవ్వకపోయినా చిత్తశుద్ధితోనే ఉన్నామని మాజీ ఎమ్మెల్యే గరటయ్య స్పష్టం చేశారు. అనుక్షణం జగన్ ఆశయం కోసం పనిచేశాం.. నియోజవకర్గాన్ని అభివృద్ధిలో పయనింపజేశాం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని అందించాం.. పార్టీని నమ్ముకున్న నాయకుల సమస్యలను జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతామని కృష్ణచైతన్య వ్యాఖ్యలు అద్దంకి వైకాపాలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై విమర్శల స్వరాలు వినిపిస్తున్నాయి.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల అద్దంకి వైకాపా ఇన్‌చార్జ్‌గా ఉన్న బాచిన కృష్ణ చైతన్య స్థానంలో హనిమిరెడ్డిని నియమించడంపై వైకాపాలో పార్టీ తీరుపై ఆగ్రహావేశాలు వ్యక్తమౌతున్నాయి. ఈ తరుణంలో

మిగతా 3లో



16 లో...

## పదవి ఆశ లేదు ... సేవ కోసమే వచ్చా

**కష్టకాలంలో పనిచేసిన వారికి సహకారం**
**175 స్థానాల్లో టిడిపి గెలుపు ఖాయం**
**వైసీపీని గద్దె దింపేందుకు పవన్ కళ్యాణ్ టిడిపికి మద్దతు**
**ఓట్లను తొలగించే ప్రభుత్వాన్ని సాగనంపుదాం**
**ఏపీలో మొదటి గెలిచేది టిడిపి సీటు కనిగిరి**
**ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ**
**టిడిపిలోకి వచ్చేవారికి స్వాగతిద్దాం**
**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**





9 లో...

## జనసేనలోకి ఎన్ఆర్ఐ గరికపాటి వెంకట్

**అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం**
**మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో కండువా కప్పి సాదర స్వాగతం**
**గరికపాటి రాకతో దర్శి నియోజకవర్గ జనసేనలో కొత్త జోష్**



9 లో...

## తెదేపా గెలుపే మన లక్ష్యం

**20న యువగళం ముగింపు 'ఎన్నికల శంఖారావం' సభ**
**విస్తృతస్థాయి సమావేశంలో దామచర్ల జనార్ధన్ పిలుపు**

## దేశంలో ఆయుష్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్ల పెంపు చర్యలేవి?



3 లో...





9 లో...

## శ్రీహరిహరక్షేత్రంలో వైభవంగా గోవింద కళాశాభిషేకాల వేడుక


KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES

మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?



12 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం
డా. నరేంద్రనాథ్ మేడ వారి వైద్య బృందం నుండి



డా॥ అజయ్. బి. మోసూర్
M.S General Surgery, DNB Vascular Surgery
Consultant Vascular & Endovascular Surgeon
KIMS Hospitals, Secunderabad.

తేదీ : 17-12-2023 ఆదివారం
కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు
ఉ॥ 10గం॥ నుండి సా॥ 4గం॥ వరకు అందుబాటులో ఉంటారు
వివరములకు: 77999 80904, 70958 78686

# మాజీ సైనికుల కార్పొరేషన్ కోసం గళం విప్పిన తాండ్ర




బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ సైనికులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సభ లో గళం విప్పిన బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు. విజయవాడ గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర అధ్యక్షుడు మోటూరి శంకరరావు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి రాష్ట్రంలోని మెజారిటీ యూనియన్ ల ప్రతినిధులతో విస్తృతంగా చర్చించి, మాజీ సైనికులు అందరూ క్రమశిక్షణ గా ఉంటూ ఐకమత్యం తో ఉండాలి అని తెలియజేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపిటీసీ తాండ్ర మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తమ శరీర అవయవాలను కోల్పోవడమే కాకుండా తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పిస్తున్న మాజీ సైనికుల మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యుల సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలి అంటే, మాజీ సైనికులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఇవ్వలేకపోయినా ప్రభుత్వ ధరలతో 175 గజాల ఇళ్ళ స్థలాల ను మాజీ సైనికులు కొనుగోలు చేసుకొనుటకు ప్రతిపాదించిన అంశాన్ని త్వరగా పరిశీలించి మాజీ సైనికుల కాలనీలు ఏర్పాటు చేసుకోవటానికి ప్రభుత్వం సహకరించాలి కోరారు. రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసిన మోటూరి శంకరరావు కి అదేవిధంగా సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన మాజీ సైనికుల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికుల తో పాటు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు, తోట దుర్గారావు మరియు ముఖ్య సలహాదారులు అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

## ధూళిపాళ్ల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేగేశన



బాపట్ల,మేజర్‌న్యూస్: సంగం డైరీ చైర్మన్, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన శివ న్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయ ప్రకాశ్ నారాయణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి



కర్లపాలెం , మేజర్‌న్యూస్: భారతదేశం అభివృద్ధిలో అన్ని రంగాలలో దూసుకుపోతోందని రిసోర్స్ పర్సన్ వి.ఉమాశంకర్ పేర్కొన్నారు. కర్లపాలెం పంచాయతీ లో వికసిత సంకల్ప యాత్రలో భాగంగా రైతు సంక్షేమంకు కేంద్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న పథకాల గురించి వీడియో రూపంలో వివరించారు. పేదలు ,అట్టడుగు వర్గాలకు చేయూత, నారి శక్తికి నూతన ఉత్తేజం ,భారత మధ్య తరగతి ప్రజల జీవనం సరళం ,అందరికి అందు బాటులో తక్కువ ధరలకు ఆరోగ్య సంరక్షణ ,జాతీయ భద్రత ,భారత్ ప్రపంచ చోదక శక్తి ,సులభతర వాణిజ్యం ,వారసత్వం , వికాసం ,పర్యావరణ ,సుస్థిరత మొదలగు అంశాలపై ప్రధానమంత్రి తదితరుల వీడియో సందేశాలు చూపించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఏలీ షా బాబు ,కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ,సూపర్వైజర్ వి.ఉ మాశంకర్ ,ప్రమోటర్ వి.హరివేణుమ్ పాల్గొన్నారు.

## రాష్ట స్థాయి ఫెన్సింగ్ పోటీలలో హై వెండ్ హై స్కూల్ విద్యార్ధి కి రజిత పతకం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని హై వెండ్ హై స్కూల్ విద్యార్ధులు రాష్ట స్థాయి ఫెన్సింగ్ పోటీలలో రజిత పతకం సాధించారు.ఈ సందర్భంగా గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డైరెక్టర్ పి.చాందినీ మాట్లాడుతు ఈ నేల 10 నుండి 12 వరకు 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నంద్యాలలో అండర్ -14 ఫెన్సింగ్ పోటీలు నిర్వహిం చగా రాష్ట స్థాయి పోటీలలో పి.భానుచంద్ర రెడ్డి అత్యం త ప్రతిభను కనబరిచి రాష్ట స్థాయి ఫెన్సింగ్ పోటీలలో రజిత పతకం సాధించాడన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ బి.సాయి మహేంద్ర మరియు చైర్మన్ పి. ఉదయ చంద్రరావు వ్యాయామ ఉపాధ్యాయుడు రాయపూడి గోపి చంద్ ,విద్యార్ధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రామ లక్ష్మీ,అనిత, స్వప్న,రవళి తదితరులు పాల్గోన్నారు.

## 17న పెన్షనర్స్ డే

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఈ నెల 17న పెన్షనర్స్ డేని సీత రామాలయం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఆర్.వెంకటరెడ్డి తెలిపారు. దర్శి యూనిట్ పరిధిలో ని దర్శి, ముండ్లమూరు తాళ్లూరు, కురిచేడు, దొనకొండ మండలాలకు చెందిన పెన్షనర్లు హాజరు కావాలని కోరారు. మ్యాక్షి విజన్ కంటి హాస్పిటల్ డాక్టర్ రామలింగారెడ్డి రెడ్డి కంటి పరీక్షలు నిర్వహిస్తారని, వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, హెల్త్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు తెచ్చుకోవాలని కోరారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క ఉద్యోగి సంతోషంగా లేరు-మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క ఉద్యోగి కూడా సంతోషంగా లేరని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ సమ్మె చేస్తున్నారు. గురువారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు సమ్మె శిబిరం వద్దకు వెళ్లి వారికి మద్దతు తెలిపి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మల్లాది రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోచుకోవటం, దాచుకోవటం తప్ప ప్రజల సమస్యలు గానీ ఉద్యోగస్తుల సమస్యలు ను పట్టించుకున్న నాధుడే లేరు. ఈ సైకో ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఈ ఇబ్బందులు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, పి కుమార్ స్వామి, కందుల వెంకటేశ్వరరావు, వి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, రావూరి అప్పయ్య, బి సుబ్బారావు, సొంటి కోటయ్య, పెనుమర్తి రత్తయ్య, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామము నందలి రైలుపేట ఎస్టి కాలనీలో వి ఆర్ ఓ సంస్థ ఆధ్వర్యంలో భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దార రవికిరణ్మయి చన్నయ్య సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం వి ఆర్ ఓ సంస్థ ద్వారా పిల్లల కు,మహిళలకు వస్త్రములు గ్రామ సర్పంచి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ సంస్థ ఆనిమేటర్ పుష్పలత మరియు వి ఆర్ ఓ సంస్థ స్కూల్ టీచర్ తిరుపతమ్మ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత



కర్లపాలెం ,మేజర్ న్యూస్: కర్లపాలెం జనసేన పార్టీ కార్యాలయంలో కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు హరిరామ జోగయ్య ఆదేశానుసారం బాపట్ల జిల్లాలోని మండల అధ్య క్షులను ఎన్నుకొని నియామక పత్రాలను జిల్లా అధ్యక్షులు మాడసాని బాలాజీ అందజేశారు.ఈ సందర్భంగా ఐక్యతతోనే ఏదైనా సాదించగలమని ముందు మనం ఐక్యంగా ఉంటూ అన్ని వర్గాల వారితో కలిసి ఉంటూ సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.వేమూరు అసెంబ్లీ నియోజకవర్గం కాపు సంక్షేమ సేన యూత్ వింగ్ అధ్య క్షునిగా తాడిశెట్టి బాలాజీ, రేపల్లె కాపు సంక్షేమ సేన యూత్ వింగ్ అధ్యక్షునిగా దాసరి లక్ష్మీ , పవన్ కళ్యాణ్ వేమూరు మండల అధ్యక్షులుగా తాడికొండ శివరామకృష్ణ ,భట్టిప్రోలు మండల అధ్యక్షునిగా పొన్నగంటి సుధీర్ కుమార్ ,అమృ తలూరు మండల అధ్యక్షునిగా భాసం శెట్టి కోటేశ్వరరావు , చుండూరు మండల అధ్యక్షునిగా పోకల గోపి , కొల్లూరు మండల అధ్యక్షునిగా వెలువల బసవ రత్తయ్య గారిని నియమించారు.ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు శ్రీ హరి రామ జోగయ్య గారి ఆదేశానుసారం కాపు సంక్షేమ సేన యూత్ వింగ్ అధ్యక్షుని మరియు మండల అధ్యక్షులు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు పర్వత్ రెడ్డి అనిల్ కుమార్ టౌన్ ప్రెసిడెంట్ బడే అంకమ్మరావు బాపట్ల జిల్లా యూత్ ప్రెసిడెంట్ కూనపు రెడ్డి శ్రీనివాసరావు వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల నగేష్ పోకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా శివరామకృష్ణ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:వేమూరు మండల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని చావలి గ్రామానికి చెందిన తాడికొండ శివరామ కృష్ణ నియమితులయ్యారు. శివరామకృష్ణ ను జిల్లా అధ్యక్షులు మాడసాని బాలాజీ నియమించారు. నియోజకవర్గ కాపు సంక్షేమ అధ్యక్షులు గాజుల నగేష్ సూచన మేరకు శివరామకృష్ణ నియమి తులయ్యారు.తన నియామకానికి కృషి చేసిన కాపు సంక్షేమ సంఘం నాయకు లకు తాడికొండ శివరామకృష్ణ కృతజ్ఞత లు తెలియజేశారు. శివరామకృష్ణ నియా మకం పట్ల లంకోజి మల్లేశ్వర రావు, గోపాలం సుబ్బారావు,తోట వెంకట సు బ్బారావు,టీ మల్లికార్జునరావు, తోట నర సింహారావు లు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీల సమ్మెకు మాజీ మంత్రి ఆనంద్ బాబు మద్దతు



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ సిఐటి ఆధ్వర్యంలో కనీస వేతనాలు పెంపుదల చేయాలని,సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె కొనసాగింది.ఈ సమ్మెకు మొదట తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మద్దతు తెలపారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ న్యాయ బద్ధమైనటువంటి సమస్యలు పరిష్కారం కోసం సమ్మెలోకి వస్తే చర్చలకు రమ్మని పిలిచి సమ్మె విరమించకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించడానికి ఖండిస్తున్నాం.ఈరోజు అంగన్వాడీల సమ్మె వల్ల రాష్ట్రంలో లక్ష మంది మహిళలు రోడ్డున పడితే సమస్య గురించి మాట్లాడకుండా అధికారులు రాష్ట్రప్రభుత్వం గతంలోనే జీతాలు పెంచినట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు,వెంటనే అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ చర్చలుకీ పిలిచి సమస్య జటిలం అవ్వకుండా పరిష్కరించాలని మాజీ మంత్రి అన్నారు,ఈ కార్యక్రమంలో కొల్లూరుమండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేనిమురళీకృష్ణ,బుర్రె జగన్,మరియు సిపిఎం నాయకులుటి కృష్ణమోహన్, అమర్తలూరి. కృపానందం,బి సుబ్బారావు జిల్లా అధ్యక్షులు మనోజ్ కుమార్ మండల నాయకులు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా - ఎంపీడీవో శంకర రావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని యంపిడిఓ శంకర రావు అన్నారు. ముండ్లమూరు యంపిడిఓగా బత్తిన శంకర రావు గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న హనుమంతరావు దర్శి బదిలీ అయ్యారు. కురిచేడులో పనిచేస్తున్న శంకర రావు ముండ్లమూరు బదిలీ అయ్యారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన యంపిడిఓను కార్యాలయం సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## నిర్ధేశిత గడువులోపు అర్జీలన్నింటికీ పరిష్కారం: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా అర్జీలన్నింటినీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ, ఇందుకోసం వచ్చిన అర్జీల పరిష్కారంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఆయన ప్రకాశం భవనంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 26వ తేదీ నాటికల్లా పరిష్కరించాలని ఎన్నికల కమిషన్ గడువు పెట్టినట్లు చెప్పారు. ఈ గడువులోగా పరిష్కరించాల్సిన అర్జీలు 72 వేల వరకు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆన్ లైన్లోలో వచ్చిన అర్జీని పరిశీలించి పరిష్కరించడానికి 7 రోజుల తరువాతే అవకాశం (ఎనబుల్) ఉంటుందన్నారు. ప్రస్తుతం పరిష్కరించాల్సిన 72 వేలలో సుమారు 50 వేల అర్జీలు ఇంకా ఎనబుల్ స్థాయికి రాలేదన్నారు. ఏదేమైనా ఈ అర్జీలన్నింటినీ ఈ నెల 26 నాటికి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల కోసం అర్జీలు పెట్టుకోవడం నిరంతర ప్రక్రియ అని ఆయన చెప్పారు. 9వ తేదీ తరువాత వచ్చిన అర్జీలను కూడా పరిష్కరించి అనుబంధ ఓటర్ల జాబితా పబ్లిష్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వై.ఎస్.ఆర్.సి.పి.), స్వరూప్ (టి.డి.పి.), బి.రాజశేఖర్, జి.సత్యనారాయణ (బి.జె.పి.), రసూల్ (కాంగ్రెస్), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఆయుష్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్ల పెంపు చర్యలేవి?

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో ఆయుష్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్లు పెంపుకు చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరు చేసిన ఆయుష్ హెల్త్, వెల్ నెస్ సెంటర్లు, పనిచేయుచున్న సెంటర్లు, వైద్య సేవలు పొందుచున్న రోగులు, ఆంధ్రాలో సమగ్ర అయుష్ వైద్యశాల ఏర్పాటు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర అయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వివరణ ఇచ్చారు. ప్రజలు అయుష్ సూత్రాలు, ఆభ్యాసాలు కలిగి, ఆయుర్వేద, నేచురోపతి, యునాని, సిద్ద, సోవా, రిగ్పా, యోమియోపతి మందుల, యోగా కార్యకలాపాల ద్వారా వ్యాధి భారాన్ని తగ్గించుకొని స్వీయ రక్షణ పొందడమే ఈ సెంటర్ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేషనల్ అయుష్ మిషన్ వారి 'కేంద్ర



ప్రాయోజిత పథకం' క్రింద రాష్ట్రాల వార్షిక కార్యాచరణ ప్రణాళికల అనుసరించి దేశంలో 12,500 అయుష్ సదుపాయాలను ఆయుష్ హెల్త్, వెల్ నెస్ సెంటర్లుగా స్థాయి పెంపుదలకు ఆమోదించగా, 8,168 స్థాయి పెంపుదల జరుగగా, ఆంధ్రప్రదేశ్‌లో 203 ఆమోదించగా, 126 స్థాయి పెంపు జరిగిందని తెలిపారు. దేశంలో 3,859 అయుష్ వైద్యశాలలు 37,385 ఆసుపత్రులు వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 8 వైద్యశాలలు, 735 ఆసుపత్రులు వున్నాయని, ఈ సెంటర్లలో 2023 అక్టోబరు నాటికి 17.22 కోట్ల మంది లబ్దిదారులు వైద్య సేవలు పొందారని తెలిపారు. ప్రజారోగ్య విషయం రాష్ట్రాలదైననూ, 50/30/10 పడకల ఆయుష్ వైద్యశాలల ఏర్పాటుకు కేంద్రం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడ, విశాఖపట్నంలో రెండు 50 పడకల ఆయుష్ వైద్యశాలలను ఆమోదించినదని తెలిపారు. ఆయుష్ వైద్యశాల డాక్టర్ల, సిబ్బంది, శిక్షణ, మౌలిక సదుపాయాల, పరికరాలు, ఫర్నిచర్, మందులను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, అయుష్ శాఖలు సమకూర్చునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## గుడ్ న్యూస్ అంథ పాఠశాలలో నిత్యవసరాలు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంధులైన విద్యార్థులకు నిత్యవసర వస్తువులు బహుకరణ స్థానిక కర్నూల్ రోడ్‌లో ఉన్న రావి ఆంజనేయులు వీధిలో గుడ్ న్యూస్ అందుల పాఠశాలలో అంధులైన 30 మంది విద్యార్థులకు రాచపూడి శివప్రసాద్ సహాయంతో వారి స్నేహితులు బోడ నాగబాబు వారి కుమారుడు సాయి మనోజ్ లాయర్ ఎడ్ల సునీల్ కుమార్, నూతలపాటి వినయ్ బాబు ఈ నిత్యవసర వస్తువులు అందులకు అందించారు స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణ మోహన్ రావు వారిని అభినందించారు. ఇలాంటి దానధర్మాలు ఇంకా చాలామంది అనామకులు ఉన్నారు వారికి కూడా ఇటువంటి సహాయమందించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో ఆత్మహత్యకు యత్నించిన మహిళ

బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతంలో జిల్లా పోలీస్, మెరైన్ పోలీస్ సిబ్బందితో పోలీస్ అదికారులు పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు చేసినారు. యాత్రికుల క్షేమాన్ని చూస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 14న గురువారం వాడరేవు సముద్రతీరంలో చీరాల పట్టణంలోని వైకుంఠపురానికి చెందిన సుమారు 30 సం.లు వయస్సు గల ఒక వివాహిత మహిళ కుటుంబ కలహాల నేపథ్యం తన ఇద్దరు పిల్లలతో పాటు ఆత్మహత్య చేసుకునేందుకు సముద్రం లోపలికి వెళుతుండగా ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్, మెరైన్ సిబ్బంది అయిన ఏఎస్ఐ రాంబాబు, పిసి లు సురేంద్ర, రాజు, హెచ్.జి శ్రీనివాసరావులు వెంటనే అప్రమత్తమై ఆమెను పిల్లలను కాపాడి సముద్రం వడ్డుకు తీసుకువచ్చి ఆమె వివరాలు సేకరించి, వారి బంధువులు సమాచారం తెలియపరిచినారు. చీరాల రూరల్ పోలీస్ అదికారులు ఆమెకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించినారు. ఈ సంఘటనలో పోలీసులు చూపిన చొరవ ముగ్గురి ప్రాణాలు కాపాడటం పట్ల స్థానిక ప్రజలు యాత్రికులు పోలీసులను అభినందించారు.



# జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

## యువతను మోసం చేసిన జగన్‌రెడ్డి
## తెలుగు యువత వైసిపీ సర్కార్‌పై ధ్వజం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువతను జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని తెలుగుయువత నాయకులు మండిపడ్డారు. ఒంగోలులోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో తెలుగుయువత నిర్వహించిన కార్యక్రమంలో యువత నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికల వేళ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఏటా జనవరి 1వ తేదిన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, అన్ని విభాగాల్లో ఖాళీలు ఉన్న రెండు లక్షల ముప్పై వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని వాగ్ధనం చేసి నిరుద్యోగులకు ఆశ చూపి అధికారంలోకి రాగానే వాటిని గాలికి వదిలేశారన్నారు. అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లయినా జాబ్ క్యాలెండర్ విడుదల చేయక పోతే, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశంపార్టీ నిరుద్యోగులకు అండగా నిరసనలతో ప్రభుత్వాన్ని నిలదీస్తే, వైసిపి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నామని నానా హంగామా చేసిందన్నారు. గత 4 సంవత్సరాల 8 నెలలుగా నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లిన ముఖ్యమంత్రి



మళ్ళి ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నాయని, కేవలం 897 పోస్టుల భర్తికి ప్రకటన విడుదల చేసి అదికూడా మెయిన్స్ పరీక్ష తేది వెల్లడించ కుండా మళ్ళి నిరుద్యోగుల్ని ఈ ముఖ్యమంత్రి మోసం చేశారన్నారు. అంతేకాదు రాష్ట్రంలో దాదాపుగా 77,96,889 ఉపాధి హామి కార్డులను జగన్ రెడ్డి ప్రభుత్వం తొలగించిందని, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో పట్టభద్రుల నిరుద్యోగంలో మన రాష్ట్రం అత్యంత వెనుకబడిన బీహార్ ను అధిగ మించి దేశంలోనే ప్రథమ స్థానంలో వుండటం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటని, ఒక్క అవకాశం అని అధికారం లోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. భూటకపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని 3 నెలల్లో రానున్న ఎన్నికల్లో రాష్ట్ర యువత మరియు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారని తెలుగు యువత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఒంగోలు పార్లమెంట్ యువత అధ్యక్షులు ముత్తాన శ్రీను, స్టేట్ యువత ఉపాధ్య క్షులు పూసపాటి జాలిరెడ్డి, స్టేట్ యువత మీడియా కో ఆర్డినేటర్ పులగల బాలు, ఒంగోలు నగర యువత అధ్యక్షులు నల్లమోతు రమేష్, ఒంగోలు నియోజక వర్గం యువత అధ్యక్షులు బోడేపూడి శివ, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి** భవిష్యత్ కార్యచరణలో భాగంగా కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు మేలు కలిగించేలా ఇన్‌ఛార్జి ఉండాలని, కానీ దురదృష్టం ఏమిటంటే ప్రస్తుతం ప్రకటించిన అతని పేరు కానీ ఊరు కానీ నియోజకవర్గ ప్రజలకు తెలియదని, అద్దంకి నియోజకవర్గ ప్రజలు ఏమైనా గొర్రెలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అతనికి నియోజకవర్గంలో ఏ ఊరు ఎక్కడ ఉందో తెలియదు.. ఎవరు నాయకులు ఎవరు కార్యకర్తలు అసలే తెలియదని అలాంటి వ్యక్తిని అద్దంకి వైఎస్సార్‌సీపీ తరుపున గెలిపించండి అనటం ఎంతో బాధాకరమైన విషయం అన్నారు. ఎవరూ నిరాశ పడాల్సిన అవసరం లేదని ఎన్నికలకు మరో నాలుగు నెలల సమయం ఉందన్నారు. నామినేషన్ వేసే చివరి సమయంలో కూడా మార్పులు జరిగిన సందర్భాలు ఎన్నో చూశామన్నారు. నియోజకవర్గంలోని వాస్తవ పరిస్థితులన్నీ కూడా జగన్మోహన్ రెడ్డికి తెలుసని అయితే కొన్ని అదృష్టశక్తుల ప్రమేయంతో ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందన్నారు. టిక్కెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా చిత్తశుద్ధితో పార్టీలోనే పని చేస్తున్నట్లు

# ఊరు, పేరు తెలియని ఇన్‌ఛార్జి?!

వివరించారు. మొదటి నుంచి పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పని చేశానన్నారు. 2014 ఎన్నికల్లో అప్పటివరకు పార్టీ కోసం పనిచేసిన తనను కాదని మరొకరికి టికెట్ కేటాయించారు. ఆ సమయంలో పార్టీ చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని అతను కూడా మీరు తీసుకువచ్చిన వ్యక్తే కదా అన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామని స్వయంగా జగన్మోహన్‌రెడ్డి వాగ్దానం చేశారని అన్నారు. పాదయాత్ర సమయంలో జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు మరలా ఆయన కలవడం ఇక్కడ జరుగుతున్న విషయాల్ని వివరించడం ఆ సమయంలో తిరిగి మరలా తన ఇన్‌ఛార్జిగా ప్రకటించడం జరిగిందన్నారు. నాటి నుంచి పార్టీ పరమైన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు.

### పేదవారిని అక్కున చేర్చుకునే గరటయ్య

పేదవారిని అక్కున చేర్చుకునే అలవాటు ఉన్న వ్యక్తి గరటయ్య అన్నారు. కులాల ప్రస్తావన తీసుకురావడం చాలా దురదృష్టకరమని పలువురు అన్నారు. తాము ఎప్పుడూ ఒక సామాజిక వర్గాన్ని ప్రోత్సహించలేదని అన్ని సామాజిక వర్గాల ప్రజలను ప్రోత్సహిస్తూ పార్టీని బలోపేతం చేసామన్నారు. బయట వ్యక్తులు చాలా రకాలుగా మాట్లాడుతూ ఉంటారని ఎవరి మాటలను నమ్మాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలోనే ఉంటామని నియోజకవర్గ విషయాలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని ప్రజాభిప్రాయం మేరకే టికెట్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తిరిగి పునరాలోచన చేస్తారని అద్దంకి అభ్యర్థిగా కృష్ణ చైతన్య అనే ప్రకటిస్తారని తెలిపారు. అప్పటివరకు అందరం ఒకే మాట మీద ఉండి మన శక్తి వంచన లేకుండా పార్టీని బలోపేతం చేద్దామన్నారు.

### అభివృద్ధి కోసం పాటుపడ్డా: కృష్ణచైతన్య

అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని కృష్ణచైతన్యపేర్కొన్నారు. నిత్యం ప్రజల్లోనే ఉన్నానని పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. తాను ఇన్‌ఛార్జిగా ఉన్న సమయం కంటే శాసనసభ్యునిగా ఎన్నికైతే రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని ఇప్పటివరకు జరిగిన అభివృద్ధికి రెట్టింపు అభివృద్ధి చేస్తానని అన్నారు. తాను ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత జరిగిన స్థానిక ఎన్నికల్లో 90 శాతం పైగా పంచాయతీలు ఎంపీటీసీలు జడ్పీటిసిలు కైవసం చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో భాగంగా తాను తీసుకున్న నిర్ణయాలలో ఎవరికైనా నష్టం జరిగి ఉండవచ్చునని అది కేవలం అభివృద్ధి నేపథ్యంలో మాత్రమే జరిగిందని అన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన తనకు లేదన్నారు. అద్దంకిలో ఇప్పటివరకు శాసనసభ్యునిగా ఉన్న వ్యక్తిని ఓడించి నియోజకవర్గాన్ని జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తానన్నారు. మరలా తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయటమే మనందరి లక్ష్యం అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంపిక విషయమై పునః పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరుతానని శాప్ నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం తొలి నుంచి కష్టపడి పని చేసిన నాయకుల కష్టాన్ని ముఖ్యమంత్రి జగన్‌కు వివరిస్తానని తెలియజేశారు.

## మహిళల కబడ్డీ జట్టుకు తృతీయ స్థానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థినిలు కబడ్డీలో నవంబర్ 24-11-23 న బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా అమ్మాయిలు ఎనిమిది మంది జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన వారు 29-11-23 నుండి1 డిసెంబర్ వరకు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు పట్టణంలో అంతర జిల్లాల పోటీలు జరిగాయి. అందులో ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ బాపట్ల విద్యార్థినిలు తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ విద్యార్థినిలు అభినందించి సర్టిఫికెట్లు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ జి. దిలీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కె. హరి ప్రసాద్, ట్రెజరర్. టి. రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్, రాము, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గడికోటలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కుమ్మరమకట్ట సెంటర్ నందు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పటల్ వారు గిద్దలూరు మండలంలోని గడికోట గ్రామంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు, ఉచితముగా ఆపరేషన్ కూడా చేస్తున్నారు. డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి ముఖ్య ఉద్దేశం 2024లో జరగబోవు సాధారణ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు సిద్ధముగా ఉన్నానని తెలియజేస్తూ, ఎల్లవేళలా మీ వెంటే ఉంటానని మీ సహాయ సహకారాలు నాకు అందించాలని కోరుచున్నాను. ఈనెల 14న గిద్దలూరు నియోజకవర్గంలోని గిద్దలూరు మండలం గడికోట గ్రామంలో గురువారం డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని (మెగా హెల్త్ క్యాంప్) గిద్దలూరు మండలంలోని గురువారం గ్రామంలో నిర్వహించారు. మెగా వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు ప్రతి ఒక్కరికిని సంబంధించిన అన్ని పరీక్షలు బరువు మరియు బిపి, షుగర్, కంటి కలకలు, కంటికి సంబంధించిన పరీక్షలు అందరికీ కామన్‌గా పరీక్షించి తగిన మందులు అందజేసి తగు సూచనలు సలహాలు తెలియపరిచారు. ప్రతి గ్రామంలో డాక్టర్ బ్రహ్మానంద రెడ్డికి ప్రజాబలం ఎక్కువగా ఉన్నది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ టీచర్లు సమ్మె కారణముగా అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ ఆగిపోయినందున జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు అంగన్వాడీ సెంటర్లను గిద్దలూరు తహసిల్దార్ తనిఖీలు చేసి పంచనామా నిర్వహించారు. ఓపెన్ చేసి అందులోని రేషన్, ఇతర వస్తువులను సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గిద్దలూరు మండల తహసిల్దార్ తెలియజేశారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ సంబరాలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల సమైక్య సేవకుల నిర్వహణలో బుధవారం రాత్రి జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగా రాజేష్ అధ్యక్షతన జరిగిన గ్రాండ్ క్రిస్మస్ జయకరముగా జరిగినది. ఈ గ్రాండ్ క్రిస్మస్‌కి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రజలందరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ముఖ్య ప్రసంగీకులుగా విశాఖ పట్నం నుంచి విచ్చేసిన అంతర్జాతీయ ప్రసంగీకులు దైవజనులు శామ్యూల్ కర్మోజీ మాట్లాడుతూ క్రీస్తు జననం ద్వారా సర్వ మానవాళికి భయము నుంచి విడుదల, శాంతి సమాధానం, రక్షణ కలిగిందని వాక్య పరిచర్య చేసి వచ్చిన అశేష ప్రజానికానికి ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్‌కి అతిథులుగా విచ్చేసిన మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ ప్రెసిడెంట్ రెవ.డాక్టర్ జినుకూటి జాన్‌బాబు, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్ మరియు డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్, ఆంధ్ర రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, మాజీ జడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, వైసీపి మండల కో ఆర్డినేటర్ గంటా రమణారెడ్డి, దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారికా, ఉప సర్పంచ్ డి.రసూల్, ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా సెక్రటరీ పాస్టర్ బి.అగస్టీన్, దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ చాట్ల గంగయ్య, ఎఐసిసి ప్రెసిడెంట్ రెవ.వై.ప్రేమన్న క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో రెవ డాక్టర్ జినుకూటి జాన్ బాబు గుడ్ సమర్టియన్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆంధ్ర రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

అదేవిధంగా క్రైస్ట్ చర్చ్ పాస్టర్ బి.అగస్టీన్, క్రీస్తుసైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బుట్టి దిలీప్ కుమార్, దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సువార్తికులు చాట్ల గంగయ్య 30 మంది పాస్టర్లకి, పాస్టరమ్మలకి నూతన వస్త్రములు మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమంలో దోర్నాల మండల యంపిపి గుమ్మా పద్మాజాయల్లేష్, వైస్.యంపిపి దర్శనం నాగయ్య, మండల కోఆర్డినేటర్ గంటా వెంకటరమణారెడ్డి, దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారికా, ఉప సర్పంచ్ డి.రసూల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ కాశింపీరా, టీచర్ సన్నిధి కిషోర్ కుమార్, వైయస్సార్‌సిపి యువ నాయకులు సింగా నాగరాజు పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు సింగా రాజేష్, గౌరవ అధ్యక్షులు వై.ఇశ్రాయేలు, వైస్ ప్రెసిడెంట్ సింగా యేసుదానం, సెక్రటరీ బుట్టి దిలీప్ కుమార్, ట్రెజరర్ కొండెపోగు డేవిడ్, అడ్వయిజర్స్ చాట్ల గంగయ్య, సింగా రత్నాకర్, రికార్డ్స్ రైటర్ పూర్ణకంటి జేమ్స్, సింగా ఏసన్న, బి.అగస్టీన్, ప్రేమన్న, యమ్.అశోక్ కుమార్, వై.రాజు, పాస్టర్స్, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి: సిఐటియూ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లో ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ 36గంటల ధర్నా నిర్వహిస్తున్నారు.కనీస వేతనాలు అమలుచేయాలి, పని ఒత్తిడి తగ్గించాలి. ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటియూ జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఆశవర్కర్స్ పాత బస్ స్టాండ్ వద్దా జరిగిన ధర్నాలో బాపట్ల జిల్లా అధ్యక్షురాలు డి.ధనలక్ష్మి, సీఐటీయూ జిల్లా అద్యక్షుడు సిహెచ్.మణిలాల్, జిల్లా ప్రధన కార్యదర్శి సిహెచ్.మజుందర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కింద స్థాయి వరకు వెళ్లి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆశా వర్కర్లు సమస్యలును రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునారు అని విమర్శించారు, తీవ్రమైనటు వంటి పని ఒత్తిడి పెరుగుతూ అనేకచోట్ల ఆశావర్కర్లు అనారోగ్యాలు పాలవుతున్నారు, కనీసవేతనాలు అమలు చేయడం లేదు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా 60 సంవత్సరాలు దాటిన తర్వాత వట్టి చేత్తో ఇళ్లకు పంపుతున్నారు, ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ ,ఎక్స్గ్రేషియా ఇవ్వటం లేదు, కుటుంబానికి భద్రత చూపించడం లేదు,ఆశా వర్కర్లకు సెలవులు లేవు అనే నెపంతో కక్ష సాధింపుకు పాల్పడుతున్నారుఈ ధర్నా లో ఆశావర్కర్ యూనియన్ జిల్లా నాయకులు వి.వెంకటేశ్వరమ్మ, వాణి,శాంతకుమారి,దుర్గ,ఆశాజ్యోతి, ఏసమ్మ, బుజ్జి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



**మూడో రోజుకు చేరిన అంగన్వాడీల దీక్షలు**

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ వేమూరు మండల కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాలు గురువారం నాటికి మూడో రోజుకు చేరాయి.మూడో రోజు వినూత్న రీతిలో మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీ వర్కర్లకు సముచితమైన గౌరవం అందిస్తామని, వేతనాలు పెంచుతామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు చేయకుండా మరిచారన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు దయానియస్థితిలో గడుస్తున్నాయ ని ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడీలకు వేతనాలు పెంచి తమరు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం నిరసన దీక్షకు నేటి నాయకులు అగస్టీన్,తోకలవాని పాలెం సర్పంచ్,రాష్ట్ర సర్పంచ్ ల సంఘం సభ్యులు టి కృష్ణమోహన్,ప్రొఫెసర్ విశ్వనాథ్ లు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు బసవమ్మ,కమిటీ సభ్యులు పద్మ, బుల్లమ్మాయి,అమల, రెబ్బమ్మ,జయప్రద, దుర్గ,తిరుపతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు. భట్టిప్రోలు లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు మూడవరోజు ధర్నా నిర్వహించారు.

## ప్రెస్ క్లబ్ కొరకు కలెక్టర్‌కు వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న గిద్దలూరు పట్టణంలో ఎన్నో సం.రాలు నుంచి పాత్రికేయుల, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింటింగ్ మీడియా ప్రతినిధులకు సరైన ప్రెస్ క్లబ్ లేక పోవడం చాలా బాధాకరం, వారు సమాజంలో ఉన్న ప్రజల సమస్యలను ప్రభుత్వాలకు అధికారులకు తెలియ చేయడంలో కీలక పాత్ర పోషించిన వారికి గిద్దలూరు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయ వలసిన అవసరం చాలా ఉంది. మీరు ఈ సమస్య మీద దృష్టి ఉంచి ప్రెస్ క్లబ్ ఏర్పాటు కు స్థలం కేటాయించి సమస్యకు పరిష్కారం చూపాలని భారతీయ జనతా పార్టీ తరుపున కోరుకుంటున్నాం .గత ప్రభుత్వాలు 20 సం.రాలు నుంచి ఎమ్మెల్యేలు గానీ మినిస్టర్స్ గానీ, ఎంపీలు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు మా యందు దయ ఉంచి మీరు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయిస్తారన్నారు.

# ఏపి యమ్ ఆర్ పి యస్, రాజకీయ సమన్వయ మహాసభల కరపత్రాల విడుదల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని మాదిగలకు, మాదిగ ఉపకులలకు సమన్యాయం చేయాలనీ అప్పుడే మా ది గలకు మేలు జరుగుతుందని ఏ పి యమ్ ఆర్ పి యస్ బాపట్ల ఆధ్యక్షు లు బాలసని రామకృష్ణ పత్రిక ముఖ ంగా తెలియజేశారు.గురువారం బాపట్ల లోని డా .బి. అర్. అంబేద్కర్ భవనము నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసీ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనవరి 20 న జరిగే మాదిగ, మాదిగ ఉప కులాల మాదిగ సమన్వయ మహా సభకు సంబంధించిన కర పత్రాలు విడుదల చేసి జిల్లాలోని మాదిగ,మాదిగ ఉప కులాల వారి నందరిని ఈ సభకు రావాలని ఏపి యమ్ ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షుడు బలసాని రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బలసాని రామకృష్ణ మాట్లాడుతూ మాదిగ మరియు మాదిగ ఉపాకులాలకు జనాభా ప్రాతి పదికిన రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యస్ సి రిజర్వుడ్ శాసన సభ స్థానాలు యస్ సి లకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వము కు సూచించారు.అదే విధంగా యస్ సి ల పై జరుగుతున్న అన్యాయలు, అక్రమాలుకు ప్రభుత్వం స్పదించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.యస్ సి లపై దాడులు ను గురించి ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా మాట్లాడకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఈ విషయంలో బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి ఎప్పుడు స్పందించక పోగా దళితుల ఓట్లతో గద్దెను ఎక్కచ్చు కానీ, వారిపై కేసులు నమోదు చేసి వారి పై దాడులు చేసినప్పుడు మాట్లాడకపోవడం దుర్మా ర్గపు చర్యగా పరిగణించాలని ఏపి య మ్ ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షుడు బలసాని రామకృష్ణ పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలో యస్ సి మాదిగలకు 15య మ్ ఎల్ ఏ లు, 2యమ్ పి సీట్లు ను కేటాయించాలని ఏపి యమ్ ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షుడు బలసాని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే యన్ అర్ ఐ ప్రభాకర్ దళితు లపై చేస్తున్న అసభ్య దూషణ ను ఉద్దేశి ంచి మాట్లాడుతూ ఎక్కడో దూరంగా ఉండి మాట్లాడం కాదు దమ్ము ఉంటే బాపట్ల నడి భోడ్డున ఉన్న డాక్టర్ బి అర్ అంబెద్కర్ విగ్రహం సాక్షి గా మాట్లాడా లని యమ్ ఆర్ పి యస్ జిల్లా అధ్య క్షుడు బలసాని రామకృష్ణ సవాల్ విసిరాడు. అదేవి ధంగా బహుజనుల ను కించపరుస్తూ ఎవ్వరూ మాట్లాడిన ఉపే క్షించేది లేదని యమ్ ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షుడు బలసాని రామకృష్ణ హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో తెళ్ళ అరుణ్ క్రాంతి, గద్దె షాలెం రాజు, గుడిపాటి శ్రీనివాసరావు, పర్సిపోగు వంశీ,బొడిపోగు కొండయ్య, బెజవాడ సన్ని, చాట్ల రెంసన్ రాజ్,జోగి రాజా రావు, బెస్లిలు పాల్గొన్నారు.

## బూటకపు ప్రచారాలు చేసుకుంటున్న బిజెపి

- దర్శి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొండారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: పార్లమెంటులో జరిగినటువంటి దృశ్యం చూస్తుంటే చాలా దారుణము అని పార్లమెంట్ లోనే ఇలాంటి సంఘటన జరుగుతుంటే మరి దేశాని ఏమి కాపాడుతారని బిజెపి ప్రభుత్వాన్ని దర్శి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొండారెడ్డి ప్రశ్నించారు. స్ప్రే ఉపయోగిచ్చి పార్లమెంట్ లోనికి వెళ్లి నటువంటి సందర్భంలో చూస్తుంటే ఎంతవరకు భద్రత కల్పిస్తున్నారు బిజెపి ప్రభుత్వం చేసేటువంటి బూటకపు ప్రచారాలు దేశాన్ని కాపాడేది మేమే అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ లేదని ఒక పార్లమెంటులోనే ఇలాంటి దృశ్యం జరుగుతున్నప్పుడు గత బిజెపి ప్రభుత్వంలో 2001లో ఇదే రోజు జరిగింది అంటే బిజెపి వైఫల్యం కాదా అని అన్నారు. ఉగ్రవాదులు కాకపోవచ్చు మరి మీ ప్రభుత్వం పైన ఇది ఒక నిరసన కార్యక్రమం అని, మోడీ చేసినటువంటి నల్ల చట్టాలు, రైతులు పైన లాఠీచార్జిలు, విద్యార్థుల పైన ఉక్కు పాదాల వలన కావొచ్చునని అన్నారు. నియంతృత్వ పరిపాలన మానుకొని న్యాయబద్ధమైన పరిపాలన చేయమని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్నా పుల్లారెడ్డి, నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు సిరి మల్లె పొలేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి - ఎంఈఓ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో భవిత సెంటర్ నందు ప్రపంచ దివాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి రమణయ్య అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ గుర్రం పెద్దిరాజు మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాఠశాలలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వారికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు సౌకర్యాలు గురించి వివరించారు. భవిత సెంటర్లో విద్యాబోధన మరియు ఫిజియోథెరపీ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా దేవి రెడ్డి రామిరెడ్డి, ఎంఈఓ వెలిగండ్ల అధికారి హాజరై పిల్లలకు బహుమతులు ఏర్పాటు చేయడం జరిగింది ఆటల పోటీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గోవిందా రెడ్డి, ఫిజియోథెరపిస్టు జి.పుల్లయ్య, భవిత సంక రిసోర్స్ పర్సన్ కే.శ్రీనివాసులు, ఎంఆర్సి స్టాఫ్ సీఆర్పీలు దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా అధికారి పి.ఏసుదాసు



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా పరిశ్రమల కేంద్రం బాపట్ల జనరల్ మేనేజర్ గా పి.ఏసుదాసు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా ను కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో ఈ బాధ్యతలు చేపట్టిన ఎన్ మదన్ మోహన్ శెట్టి బదిలీ కారణంగా ఆయన స్థానంలో వచ్చిన ఏసుదాసు కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పరిశ్రమల కార్యాలయంలోని జాయింట్ డైరెక్టర్ బాధ్యత కూడా నిర్వహిస్తూ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతారని తెలిపారు.

# సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే జగనన్నను ఆదరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవాల్సిన అవసరం ఉందని యంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి ,వైసీపి సీనియర్ నాయకులు మూలే మాలకొండారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లూరు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. సచివాలయంలో అభివృద్ధి కార్యక్రమాల డిసిప్లీ బోర్డు, వైసీపి జండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపి పాలనలో వారి అనుకూలమైన వారికే పథకాలు మంజూరు చేసేవారని నేడు జగనన్న పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు అమ్మ ఒడి, విద్యా దీవెన, ఫీజు రియంబర్స్‌మెంట్ ,రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబిసి నేస్తం వంటి పథకాలు ప్రవేశ పెట్టి అవినీతికి తావు లేకుండా నేరుగా మహిళల ఖాతాల్లో జమచేస్తున్నట్లు వివరించారు. జనవరి నుండి పింఛను 3 వేలు ఇవ్వడం జరు గుతుందన్నారు .టీడీపి అధికారంలోకి వస్తే పథకాలు నిలిపి వేస్తుందని సంక్షేమ పథకాల అమలుకు తిరిగి వైసీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సం ధర్భంగా సంక్షేమ పథకాల బుక్ లెట్లను మాల కొండారెడ్డి వాలంటీర్లకు అందజేసి ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ పి.మంగతాయారు, కోఅప్షన్ సభ్యు లు షేక్ రహీమ్ బాషా, మాజీ సర్పంచ్ సంగన గురు బ్రహ్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి కె.అంకమరాజు, సచివాలయం సిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## దేవాలయంపై దాడికి నైతిక బాధ్యత వహిస్తూ హెూం మంత్రి, ప్రధాని రాజీనామా చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: భారత దేశ ప్రజాస్వామ్యంలో భారతీయులందరూ తలదించుకునే విధంగా భారతీయ జనతా పార్టీ తీరు వికృత చేష్టలు ఇకనైనా ఆపాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి కోరారు. దర్శి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటుపై దాడి చేసి నేటికి 22 ఏళ్లు నేటి దాడి యాదృశ్చికమా కావాలనే అదే తేదీన చేశారా అని ప్రశ్నించారు పార్లమెంటుపై ఉగ్రవాదులు దాడి చేసి నేటికి 22 ఏళ్లు అయింది. 2001 డిసెంబర్ 13వ తేదీన ఈ ఘటన జరిగిందని నాడు పార్లమెంటుపై జరిగిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది ఆ దాడిలో 9 మంది మృతి చెందగా, 18 మంది గాయపడ్డారు. అదే తరహాలో బుధవారం కూడా పార్లమెంటులో దుండగులు గ్యాస్‌తో కూడిన పొగ డబ్బాలను విసిరి అలజడి చేశారని ఈ ఘటనతో పార్లమెంటుతో పాటు దేశమంతా ఆశ్చర్యానికి గురైందన్నారు. 22 ఏళ్ల క్రితం కూడా డిసెంబర్ 13వ తేదీనే ఉగ్రవాదులు దాడి చేశారు. మళ్లీ అదే తేదీన దుండగులు పార్లమెంటుపై దాడి చేయడం యాదృశ్చికమా లేదా కావాలనే అదే తేదీన చేశారా అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారిందన్నారు. భారతదేశంలో ప్రజా సమస్యలు చర్చించేటటువంటి దేవాలయం అయిన పార్లమెంట్ మరలా దాడి జరగడం భారతీయ జనతా పార్టీ వ్యూహమేనని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే అది ఎన్నికల ముందే ప్రణాళికాబద్ధంగా జరిగిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరం విజయవంతం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రభు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్నికి విశేష స్పందన లభించింది. సుమారు 350 మందికి పైగా ప్రజలు వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రభు చారిట్రబుల్ ట్రస్టు వారిని అభినందిం చారు. మండల కేంద్రంలో కార్పొరేట్ తరహా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించటం చాల ఆనందంగా ఉందన్నారు. కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య బృందానికి ప్రభు చారిట్రబుల్ ట్రస్టు వారికి ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు చారిట్రబుల్ ట్రస్టు అధ్యక్షులు ప్రభుదాస్, వైస్సార్సీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తాం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కారం చేస్తామని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారు అన్నారు.. గిద్దలూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో కనీస వేతనాలు చెల్లించాలంటూ నిరసనలు చేస్తున్న అంగన్వాడీలకు అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తరుపున తన సంపూర్ణ మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన జగన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పాడని, న్యాయబద్ధమైన కనీస వేతనాలు చెల్లించాలని మహిళలు రోడ్డెక్కితే ఈ ప్రభుత్వానికి చలనం లేదని, నిద్ర పోయే వాడిని అయిన లేపవచ్చు కానీ దొంగ నిద్రపోయే వాడిని లేపలేమని, అదే విధంగా రాష్ట్రంలో అంగన్వాడీ సమస్యలను పెడచెవిన పెట్టి, నిరంకుశ పాలన చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేవ యూత్ అధ్యక్షులుగాబాలాజీ



వేమూరు, మేజర్‌న్యూస్: వేమూరుని యోజకవర్గ కాపు సంక్షేమ సేనయూత్ అధ్యక్షులుగా తాడిశెట్టి బాలాజి ,అదవిధంగా కొల్లూరు మండల అధ్యక్షులుగా వెలివల వెంకట బసవ రత్తయ్య నీ గురువారం నియమించారు. జిల్లా అధ్యక్షులు మాడసాని బాలాజీ, జిల్లా యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి శ్రీనివాసరావు, వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల నగేష నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు, అమర్తులూరు భట్టిప్రోలు చుండూరు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమయ్యేందుకే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలతో మమేకమయ్యేందుకే తాను పట్టణంలో క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు గృహంలో గురువారం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో టిడిపిని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు దృఢ సంకల్పంతో ప్రతి కార్యకర్త సైనికుల్లావలే పనిచేస్తూ ఎన్నికల రంగంలోకి దూకాలన్నారు. నియోజకవర్గంలో కనిగిరి తర్వాత పామూరు మధ్య కేంద్రం అని అందుకు తాను పట్టణాన్ని ఎంచుకొని మండల ప్రజలను తరచుగా కలిసే ఉద్దేశంతో వారి కష్టాలను అభిప్రాయాలను తెలుసుకునేందుకు తనకంటూ ప్రత్యేకంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరింత దగ్గర అయ్యేందుకు కార్యాలయం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తిరుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, వాడి రామారావు, మార్నేని రామకృష్ణ, మన్నం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల మూడో శుక్రవారం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయండి: జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా

బాపట్ల మేజర్‌న్యూస్ ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ప్రతినెల మూడో శుక్రవారం కలెక్టరేట్లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల కలెక్టరేట్ లో శుక్రవారం ఉదయం12:00 గంటలకు ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ ప్రారంభమవుతుందన్నారు. ఉద్యోగులు ఎవరైనా ధైర్యంగా తమ సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. గ్రీవెన్స్ సెల్ కు వెళ్లదలచిన ఉద్యోగులకు అధికారులు అనుమతులు ఇవ్వా లని, ఆటంక పరచరాదన్నారు. జిల్లా అధికారులంతా అందు బాటులో ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యా లయాలలో పనిచేస్తున్న ఉద్యోగులంతా అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగులకు తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు తెలిపారు.

## బెదిరింపులతో అంగన్వాడీ ఉద్యమాన్ని ఆపలేరు



ఉలవపాడు, మేజర్న్యూస్: ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు వినూత్నంగా మోకాళ్ళతో నిలబడి రాష్ట్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు సి.హెచ్. ఇందిరావతి, వాకా లతా రెడ్డి, పద్మజ, బి.మార్తమ్మలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు లొంగబోమని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. పట్టుదలకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉన్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సమ్మె పట్ల మొండిగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కాకపోతే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు, లింగసముద్రం మండలాల అంగన్వాడీ యూనియన్ నాయకులు కత్తి బుజ్జమ్మ,బర్రె తిరుపతమ్మ, పి.రమణి, ప్రసన్న, ఎస్.పద్మజ, సి.హెచ్.పద్మజ, గీత పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న రైతన్న



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: కష్టపడి చెమటోడ్చి ఆరుగాలం శ్రమించి పండించిన వరి పైరు ప్రకృతి వైపరీత్యాలకు నేల కొరకటంతో నిచ్చేస్తులైన రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వేల రూపాయలకు చేలు కౌలుకు తీసుకొని,సేద్యానికి పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికి వస్తుందన్న ఆశతో ఉన్న రైతుకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పండించిన పంట నీటిపాలవటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.మురుగు కాలవలలో నీటిపారుదల లేక వాలిన పైరు పై ఉన్న నీరు ఇంతవరకు బయటకు పోకపోవటంతో వరి పైరు కుళ్లిపోయే పరిస్థితి దాపురించిందని,నీటిలో ఉన్న వరి కంకులు మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు.చేలోని నీరు బయటకు పంపేందుకు ఆయిల్ ఇంజన్లు ఉపయోగించి పలు కష్టాలు ఎదుర్కొంటున్న రైతుకు,ప్రభుత్వం సాయం ఎప్పుడందుతుందో అని ఎదురుచూపులు చూస్తున్నారు. నష్టపరిహారం ప్రభుత్వం అందించేందుకు ప్రభుత్వం అనేక షరతులు విధించడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు దిగాలు చెందుతున్నారు.ఇ- క్రాప్ చేయని వారు కొందరైతే,ఈ కేవైసీ చేయించుకోలేని వారు మరి కొందరు ఈ రెండు నమోదు చేయని వారికి ప్రభుత్వ సహాయం అందదని వ్యవసాయ అధికారులు తెలియపరచడంతో వారు హతసులవుతున్నారు.ఏది ఏమైనా ప్రభుత్వం షరతులు సవరించి,నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి: వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని 9వ వార్డులో తెలుగు దేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగు దేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు ఇస్తు వారికీ చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరప త్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి రాగానే, మినీ మేని ఫెస్టో లో ప్రకటించిన విధంగా, పథకాలు ప్రవే శపెట్టి, చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతారని హామీ ని ఇచ్చారు.తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతులకు ఆర్థిక సహాయం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పథకాల గురించి వివరించారు. జగన్మో హన్ రెడ్డి చేతకాని పరిపాలనలో రాష్ట్రం సర్వనాశనమైనదని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ని గెలిపిం చుకొని రాష్ట్ర అభివృద్ధి చేసుకుందామ ని అన్నా రు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులుమరియుకార్యకర్తలుపాల్గొన్నారు.

## కౌలు రైతులను, రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్న్యూస్:సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ తుఫాను వలన నష్టపోయిన కౌలు రైతులను, రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరతగతిన ఆదుకోవాలని, కరువుతో అల్లాడిన మండలాలను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి 1000 కోట్ల బడ్జెట్ విడుదల చేయాలని,తడిసిన ధాన్యాన్ని కొనాలని, ఎవరైతే సాగుదారులు ఉన్నారో వారందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని తదితర 9 డిమాండ్లతో ధర్నా చేయడం జరిగింది తెలియజేశారు. అనంతరం కలెక్టర్ గారికి పది డిమాండ్లతో కూడిన వినతి పత్రం సిపిఐ జిల్లా బృందం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు పర్రె కోటయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు రిటైర్డ్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుదే. రాజారావు, సిపిఐ జిల్లా నాయకుల కే ఎల్ డి ప్రసాద్, చీరాల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిరముల ప్రకాష్ బాబు తదితరులు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. సిపిఐ జిల్లా నాయకులు ముత్తిరెడ్డి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ జే రత్నకుమారి,మామిడి బత్తుల అశోక్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు డి రాజారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మామిడిబత్తుల గని, కందుల వినయ్ కుమార్,ఆటో యూనియన్ జిల్లా నాయకులు అంజి, కంచర్ల యేసు రత్నం, సిపిఐ నాయకులు చీదర్ల కొండయ్య,ఆనందరావు, మోటాన్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడుతుంటే కేంద్రాల తాళాలు పగలగొడతారా...?



కనిగిరి, మేజర్న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్జీవో కాలనీలో అంగన్వాడీ కేంద్రం తాళాలను పగలగొట్టేందుకు గురువారం రాత్రి సచివాలయ సిబ్బంది రావడంతో అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయకులు సచివాలయ సిబ్బందిని తాళాలు పగలగొట్టినయకుండా అడ్డుకున్నారు. సమస్యలపై పోరాడుతుంటే సాటి ఉద్యోగులు తాళాలు పగలగొట్టడానికి ఎలా వస్తారంటూ నిలదీశారు. సమస్యలు పరిష్కరించాల్సిన పాలకులు, అధికారులు కేంద్రాలను తమకు సంబంధం లేకుండా ఆధీనంలోకి తీసుకోవాలని చూడటం దుర్మార్గమని విమర్శించారు. అంగన్వాడి కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో తాళాలు పగలగొట్టడానికి వీలు లేక సచివాలయ సిబ్బందికి వెళ్ళిపోయారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసీ కేశవరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడం చేతకాక కేంద్రాలు తాళాలు పగలకొట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇదే పరిస్థితులు కొనసాగితే శాంతియుతంగా చేస్తున్న ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. కేంద్రాల తాళాలు పగలగొడితే సచివాలయం సిబ్బందిపై పోలీస్ స్టేషన్లో కేసులు పెడతామని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ సుజాత హెచ్చరించారు. తమ హక్కులు సాధించుకునే వరకు పోరాడుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుశీల, రాధ, సిఐటియు నాయకులు ఎస్కే బషీరా, శాంత కుమారి, యు. పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రానికి చంద్రబాబు సీఎం కావాలి-శ్రావణ్



చెరుకుపల్లి, మేజర్న్యూస్: 2024 లో జరిగే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని బలుసుల పాలెం తుమ్మలపాలెం పంచాయతీల క్లస్టర్ ఇంచార్జ్ కాటూరు శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం బలుసుల పాలెం పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు 257 బూతులో భవిష్యత్తు గ్యారంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించి పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ పథకాలను వారికి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అరాచక పాలనలో ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన మండిపడ్డారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అందుతున్నాయి అన్నారు. సామాన్య మానవుడు జీవనం సాగించే పరిస్థితి లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రజానీకం ఓటుతో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. చంద్రన్న రాజ్యం లోనే ప్రజల సురక్షితంగా ఉంటారు అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలు పరిశీలన



మద్దిపాడు, మేజర్న్యూస్: తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని నందిపాడు, వెల్లంపల్లి, కొలచన కోట గ్రామాలలో పర్యటించారు. అనంతరం పొలాలను పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఏవో వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

# రాజకీయ పార్టీలతో ఓట్ల సవరణ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లాలో కొత్తగా ఓటర్ల చేర్పులు, తొలగింపుల కొరకు బల్క్ అప్లికేషన్స్ తీసుకోబడవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఓటర్లు జాబితా ప్రచురించడానికి తీసుకోవల సిన చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లు నమోదు, తొలగింపులకోసం బల్క్ అప్లికేషను ఇచ్చిన వారి పై కేసులు నమోదు చేయడము జరుగుతుం దన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపుల కొరకు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో మరియు ఇ. ఆర్.ఓ,బి.ఎల్.ఓ ల వద్ద నమోదు చేసుకోవచ్చునన్నారు. జిల్లాలో జనవరి5 న ఓటర్లు జాబితా ప్రచురించడము జరుగుతుందన్నారు. ఆ తరువాత కూడా ఓటర్ల నమోదు చేసుకోవచ్చునన్నారు.జిల్లాలో ఇ.వి.ఎం మిషన్స్ పై ఓటర్లు కు అవగాహన కల్పించడానికి చర్య లు తీసుకుంటామని ఆయన చెప్పా రు. జిల్లాలో ఇప్పటి వరకు ఓటర్లు నమోదు, తొలగింపులు, మార్పుల కోసం 1లక్ష 81వేల126 దరఖా స్తులు వచ్చాయన్నారు. విచారణ జరిపి 20వేల827 తిరస్కరిం చడము జరిగింద న్నారు. 1లక్ష31వేల దరఖాస్తులు అనుమ తించి ఓటర్లు జాబితాలోకి చేర్చడం జరుగుతుందన్నారు. ఇంకను 28 వేల506 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. త్వరలో పెండింగ్ అర్జీలు విచారణ జరిపి ఓటర్లు జాబితా ప్రచురించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్.భగత్ సింగ్ బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి, కొ్ట్ర. వెంకట రామకృష్ణ బి.జె.పి, సి.హె.గంగయ్య సి.పి.ఎం., రవి ఐ.ఎన్. సి, ఎస్.కె.సంజుద్దీన్, టి.డి.పి, డి.మాల్యాద్రి వై.ఎస్.ఆర్ పార్టీల ప్రతినిధులు ఎలక్షన్ సుపరిండెంట్ కృష్ణ కాంత్, పాల్గొన్నారు.

# అంగన్వాడిలను కార్మికులుగా గుర్తించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఐసీడీఎస్ కేంద్రం ఎదురుగా జరుగుచున్న అంగన్వాడి కార్మికుల ను ఉద్దేశించి యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 2022లో సుప్రీం కోర్టు అంగన్వాడి వర్కర్ లను కార్మికులుగా గుర్తించమని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ప్రకారం కేంద్రం వెంటనే కార్మికులుగా గుర్తించి గ్రాట్యుటీ, ఇపిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ మొదలగు చట్టపరమైన అన్ని హక్కులు కలిపించాలి అన్నారు. అంగన్వాడి వర్కర్‌లు ఎవరి దయా దాక్షిణ్యాలపై పనిచెయ్యడం లేదని యూనిసెఫ్ సూచనల మేరకు శిశు మరణాలు తగ్గించాలని, 0-6 సం.లోపు బాల బాలికలు శిశు సంరక్షణ కోసం, బాలింతలు, తల్లుల సంరక్షణ కోసం 1975లో కేంద్రం ఏర్పాటు చేయగా ఏపీలో 1990లో ఏర్పాటు చేశారు అన్నారు. నేడు కేంద్రం యూనిసెఫ్ లక్ష్యాన్ని మరిచి నిధులు తగ్గిస్తూ పోవడం వలన భారతదేశంలో శిశువులు తల్లులకు "ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో" ఇండియా (76.2శాతం), బంగ్లాదేశ్ (66.1శాతం)కంటే వెనకబడి ఉందని (ఎఫ్ఏఓ) ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ తెలిపిందన్నారు. 15-49 సం.ల వయసు గల మహిళల్లో 53శాతం మంది రక్త హీనతతో బాధపడుతున్నారనీ, 5 సం.లోపు బాల బాలికలలో 31.7శాతం మంది ఎదుగుదల లోపించిదనీ, తల్లుల పౌష్ఠికాహారం లోపంతో 63.7శాతం పిల్లలు(0-5 నెలల లోపు) మాత్రమే తల్లిపాలు త్రాగగలుగుతున్నారనీ అన్నారు. కేంద్రం ప్రతి సంవత్సరం శిశు సంరక్షణ పథకం నిధులు తగ్గించడం సరికాదన్నారు. 2020-21లో 69,281 కోట్లు నిధులు కేటాయించగా, 21-22లో 46,957.33 కోట్లు కేటాయించిందని, గతంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు లకు కేంద్రం 80శాతం, రాష్ట్రం 20శాతం నిధులు మంజూరు చేసేవారు. నేడు దానిని కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతంకి తగ్గించిన అడిగేవారు లేరన్నారు. కేంద్రం ఈ ప్రాజెక్ట్‌ను ప్రైవేట్‌కు అప్పగించాలని నిధుల కోతపెడుతున్నట్లు అర్థమౌతుంది. ఇటువంటి ఆలోచన మానుకోవాలన్నారు. రాష్ట్రం కార్మికుల వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకుని వారికి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, గ్రాట్యుటీ, ఇఎస్ఐ, ఆపిఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం పెంచే వరకు అర్హులకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కేంద్రం నిధులు తగ్గించ వద్దని, కక్ష సాధింపు చర్యలు మాని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,03,000 మంది వర్కర్లు, సహాయకులు, మినీ వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయల్ల మాలకొండయ్య, అంగన్వాడి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మూడో రోజు అంగన్వాడీలు వినూత్న నిరసన**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం మూడో రోజుకు చేరింది. మండల కేంద్రమైన మద్దిపాడు లో నిర్వహించిన సమ్మెను సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు ప్రారంభించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నేరుసుల వెంకటేశ్వర్లు



మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులను సృష్టించిన సమ్మెను కొనసాగిస్తామని చెప్పారు. ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. సమ్మెకు రైతు సంఘం మద్దిపాడు నాయకులు కనపర్తి సుబ్బారావు మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించగా అంగన్వాడీలు కోలాటం చేసి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం మద్దిపాడు సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. సమ్మెలో సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి, మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు చెక్ పెట్టే యోచనలో ప్రభుత్వ చర్యలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో శిశు సంక్షేమ శాఖ,ఐసీడియస్ ప్రా జెక్టు ఆధ్వర్యంలో నడపబడుతున్న అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలు ఆయా లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.కాగా గత నాలుగు రోజులుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేయకపోవడంతో పిల్లలు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందాల్సిన పోషక పదార్థాలు అందించడంలో అంతరాయం ఏర్పడింది.ఈ అంతరాయాన్ని ఛేదించేందుకు ప్రభుత్వం నూతన ప్రణాళికకు శ్రీకారం చుట్టినట్లు తెలియ వచ్చింది. గురువారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుమ్మా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిడిపిఓ.జి విజయలక్ష్మి మరియు సెక్టార్ సూపర్వైజర్లు,మండలంలోని పలు సచివాలయాల మహిళా పోలీసులు,వెల్ఫేర్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అంగన్వాడీ కేంద్రాలను యధావిధిగా పనిచేసేందుకు బాధ్యతలను పంచాయతీ కార్యద ర్శులకు అప్పగించనున్నట్లు తెలిసింది.స్థానిక సచివాల య మహిళా పోలీసులు వెల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణను ప్రభుత్వం పునరుద్ధరించే దిశగా అడుగులు వేస్తుందని చెప్పవచ్చు.

## స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలకు జరుగుమల్లి విద్యార్థులు ఎంపిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అం డర్ 14, 17 బాల బాలికలు ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోట లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొ న్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీని వాసరావు తెలిపారు. ఈ పోటీలలో అండర్ 17 విభాగం కింద 80 ప్లస్ 90 ఎస్.లక్ష్మి పవన్ కళ్యాణ్ పదో తరగతి విద్యార్థి కాన్స పథకం సాధించాడు. పవన్ కళ్యాణ్ రాష్ట్రస్థాయిలో కాంస్య పథకం సాధించి పాఠశాల మంచి పేరు తెచ్చినందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు కళ్యాణ్‌ను అభినందించారు. అలాగే వాయమ ఉపాధ్యా యుడు ఎన్‌టి ప్రసాద్, ఆ పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందడుగులో ఉండాలని ఆ పాఠశాల ప్రధానోపా ధ్యా యుడు ఎం. శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతులు అకాల వర్షాలతో, పంట నష్టాలతో అతలాకుతలం అవుతుంటే తాడేపల్లె కొంపలో కూర్చొని బటన్ నొక్కే జగన్ రెడ్డికి రైతుల ఎలా తెలుస్తాయని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి జగన్ సర్కార్‌పై విరుచుకు పడ్డారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బెస్తవారిపేట మండలం, పిట్టకాయగుళ్ళ పంచాయతీలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబుతో కలిసి పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను మహిళలకు అంద చేసి టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశా లను ప్రజలకు వివరించారు. అనంతరం బహిరంగ సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం కష్టాల్లో ఉంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం హంగు, ఆర్భాటలతో చొక్కా నలగకుండా రైతులను పది మీటర్ల దూరంలో నిల్చోబెట్టి పరామర్శించటం ఫోటోలకు ఫోజులు ఇవ్వటం తప్ప రైతులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో రైతులకు పెట్టుబడి సహాయ నిధి నుండి గిట్టుబాటు ధరలు కల్పించటం వరకు చంద్రబాబు భరోసాగా ఉన్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే రైతులకు అన్నదాత పథకం ద్వారా యేటా రూ. 20 వేలు అందించటం జరుగు తుందని రైతులకు అన్నీ విధాలుగా అండగా ఉంటా మని, మళ్ళీ రైతులకు మంచిరోజులు రావాలంటే తెలు గుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రాబోయే ఎన్నికల్లో రైతాంగ సోదరులంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ యాదవ్, పిట్టకాయగుళ్ళ స్థానిక నాయకులు నారా వెంకటేశ్వర రెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, నర్రా బలరామిరెడ్డి, నర్రా వెంకట రమణా రెడ్డి, బల్లా రామచంద్రా రెడ్డి, చేగిరెడ్డి రామిరెడ్డి, పోతిరెడ్డి, రాచకొండ శివయ్య, సూరేబోయిన గురుచంద్రుడు, దూదేకుల చిన్న మస్తాన్, హుస్సేన్, ఎంపీ చెరువు సర్పంచ్ తాళ్ళ శ్రీనివాస రెడ్డి, పీవిపురం సర్పంచ్ ఉండేలా వెంకట నారాయణ రెడ్డి, పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా హై, బీసీ నాయకులు దోమల రమణ, క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రాము, మాజీ సర్పంచ్ పూనూరు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనిశ్వర రెడ్డి, ఆవుల శ్రీనివాసరెడ్డి, షేక్ సుల్తాన్, రషీద్, జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, బేస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దమ్ము తిరుపాలు, కువ్వారపు దేవరాజ్, సంయుక్త కార్యదర్శి దూదేకుల హుస్సేన్, కార్యదర్శి మేకల రాజ్ కుమార్, కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, మాచర్ల విశ్వనాథరెడ్డి, కందుల అన్వేష్ రెడ్డి, పి.పరుశు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయంలో రాష్ట్రం అదోగతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జగమోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయినా నాటినుంచి అవినీతి తప్ప అభివృద్ధి లేదని, టిడిపి నేతలపై కక్ష సాధింపు ధోరణితో పరిపాలన చేస్తున్నా రని మాజీ యంపిపి మందలపు వెంకట రావు అన్నారు. మండలంలోని బృందావనం తండా లో గురువారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంను నిర్వహించారు. గ్రామంలో ప్రజా వేదిక ఏర్పాటు చేసి భవిష్యత్తు గ్యారంటీ గురుంచి ప్రజలు కు వివరించారు. ఈ సందర్భంగా మాజీ యంపిపి మాట్లాడుతూ వైకాపా నాయకులు దారుణాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయన్నారు. వైకాపా ఎమెల్యే లకు మహిళలు పై గౌరవం లేదని అన్నారు. న్యాయమైన కోర్కెలు కోసం అంగన్వాడీలు నిరసన చేస్తుంటే. బొబ్బిలి ఎమెల్యే మాట్లాడిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా



ఉందని వెంకటరావు అన్నారు. టీడీపీ హయాంలో మహిళా లకు చంద్రబాబు సమూచిత స్థానం కల్పించడం జరిగింది అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను మాట్లా డుతూ వై సీపీ ఎమెల్యేలకు ఓటమి భయం పట్టుకు ందా న్నారు. జగన్ ప్రభుత్వానికి ప్రజలు చరమ గీతం పాడే రోజు లు దగ్గర పడ్డాయాని అన్నారు. దర్శి మండల పార్టీ అధ్యక్షు లు చిట్టె వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జన్మదిన వేడుకలు

బాపట్ల,మేజర్‌న్యూస్: సంగం డెయిరీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జన్మదిన వేడుకలలో బాపట్లనాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. టీడీపీ సీని యర్ నాయకులు,నల్లమోతువారిపాలెం గ్రామసర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం టీడీపీ, జనసేననాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలలు, బొకెలు, దశ్శాలు వాలతో ఆయనను సత్కరించి ఉన్నత పదవులు అలం కరించాలని ఆకాం క్షించారు. అందరి వాడిగా ప్రజా మన్న నలను అందు కుంటున్న నరేంద్ర కుమార్ అడుగు జాడలో ప్రతిఒక్కరం



పయని స్తామన్నారు. టీడీపీ గెలుపే లక్ష్యంగా సైన్యంవలే పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనా యకులు గొర్రెముచ్చు ఆనంద రావు, నరస రాజు, షేక్. మౌలాలి, వెంకట్రావు, దొప్పలపూడి వెంకట అప్పారావు, మాడా శ్రీని వాసరావు, వెంక టరా మారావు, రాజ శేఖర్, జిలానీ, జానీ, జనసేన నాయకులు హుస్సేన్ , శేఖర్ బాబు, నాని, వినయకుమార్, బాజి, గరిగంటి సాయిబాబు తదితరులు ఉన్నారు.

## జగనన్నతోనే గ్రామాలు అభివృద్ధి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు.కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామ సచివాలయం వద్ద వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామం లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ అమ్మఒడి ,రైతు భరోసా ,పెన్షన్ పెంపుదల ,అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేస్తే ప్రజలు సంతృప్తిగా ఉంటా రనేది అనునిత్యం ఆలోచన చేసి ప్రభుత్వ అధికారులను సైతం గ్రామాలకు పంపుతున్న ఏకైక నాయకులు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే నన్నారు.ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ తోట దివ్య ,స్థానిక ఎంపీటీసీ రాతంశెట్టి లక్ష్మణ్ , వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు యల్లావుల ఏడుకొండలు ,మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి ,అక్కల శ్రీనివాసరెడ్డి ,తోట వెంకట రమణ ,మందపాటి పరమానందకుమార్ ,సమ్మెట వెంకటేశ్వ రరెడ్డి ,కర్లపాలెం-2 ఎంపీటీసీ అసిఫ్ ,కంకిపాటి నాగరాజు ,మాజీ కో ఆప్షన్ సభ్యులు తాజ్ ,యారం బాబూరావు, బోస్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి ఉద్యోగుల ఆందోళనలకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మద్దతు తెలియజేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 4 రోజులుగా అంగన్వాడి ఉద్యోగులు కందుకూరు తహసిల్దార్ కార్యాలయం ఎదురు సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటూరి నాగేశ్వర రావు గురువారం మధ్యాహ్నం దీక్ష శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద బలహీన వర్గాల చిన్నారులు ఎక్కువగా వెళ్లే అంగన్వాడీ కేంద్రాలలో, టీచర్లు, ఆయాలు, హెల్పర్లు చాలా





చక్కగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అయినప్పటికీ వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, చంద్రబాబు నాయుడు అంగన్వాడీ సిబ్బందికి అధిక శాతం జీతాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు అనేక మోసపూరిత మాటలు చెప్పి వీళ్లందరి చేత ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి, తర్వాత పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ జీతం ఇస్తానన్న ముఖ్యమంత్రి, ఒక్కసారి వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి అక్కచెల్లెమ్మలను మోసం చేశారని అన్నారు. 10 వేలు ఆదాయం దాటిన సిబ్బందికి ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తున్నారని అన్నారు. జీతాలు, బిల్లులు సకాలంలో విడుదల చెయ్యలేని దీనస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని, పైగా ఇతర శాఖల ఉద్యోగులను కూడా వారిపై ఉసిగొలిపి రకరకాలుగా బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి ఉద్యోగుల ఆందోళనకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో డిమాండ్లన్నీ తప్పక పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నాయకులు చిలకపాటి మధుబాబు, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి పొడపాటి మహేష్, షేక్ మున్నా, చుండూరి శీను, షేక్ రూబీ , షేక్ ఫిరోజ్, సయ్యద్ గౌస్ బాషా, సయ్యద్ అహ్మద్ భాష, పులి నాగరాజు, బద్దిపూడి శిఖామణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గూగుల్ - విప్రో ఉద్యోగాలకు ప్రకాశం విద్యార్థులు ఎంపిక

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు మరోసారి సాంకేతిక నైపుణ్యంలో సత్తా చాటారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ (పూర్వ హెచ్‌సిఎల్ టెక్నికల్ మేనేజర్) హర్షం వ్యక్తం చేశారు. గూగుల్ ప్రాజెక్టుకు హైదరాబాద్ క్యాంపస్ లో పనిచేస్తారని ఆయన చెప్పారు. విప్రో కంపెనీ రెండు రోజులు పాటు నిర్వహించిన క్యాంపస్



ఇంటర్వ్యూలో ఫైనలియర్ విద్యార్థులు 200 మంది పాల్గొనగా వివిధ దశలలో ఫిల్టర్ చేసి 69 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసారని విజయ్ వెల్లడిం చారు. ఎం.ఎన్.సి విప్రో రోల్స్‌లో ఉద్యోగులు ఉం టారని, ప్రాజెక్ట్ మాత్రం గూగుల్ కంపెనీ ఆవరణంలో పని చేయవలసి ఉంటుందని ఆయన వివరించారు ప్రపంచమంతటా సాఫ్టవేర్ ఉద్యోగాల నియామకాలు సంక్షోభం నెలకొన్న తరుణంలో ప్రకాశం విద్యార్థుల సాంకేతిక నైపుణ్య సమర్థతతో పెద్ద సంఖ్యలో విప్రో- గూగుల్ కంపెనీకి ఎంపిక కావడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ఒక చేత డిగ్రీ-మరో చేత ఉద్యోగ పత్రం నినాదాన్ని కార్యరూపం దాల్చడంలో టెక్నికల్ డైరెక్టరు విజయ్ శ్రీనివాస్ కృషి శ్లాఘనీయమని ఆయన తెలిపారు. కాలేజీ అకడమిక్ ఇన్చార్జి ఎస్.యం.మీరావలి, ప్లేస్ మేంట్ ఆఫీసర్ బాలకృష్ణ, ఆయా బ్రాంచిల ఇన్ చార్జీ లు ఎస్. మాధవరావు, కే.కోటయ్య, కే. మోహన్ రావులు పర్యవేక్షించారు.

## టిడిపి సూపర్- 6 పథకాలపై ఇంటూరి ప్రచారం





- టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ప్రతికుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
- షూరిటీ బాండ్లు అందజేసిన నాగేశ్వరరావు
- 6వ వార్డులో 2వ రోజు బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కందుకూరు, మేజర్‌న్యూస్: బాబు షూరిటీ - భవిష్యత్తు కుగ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 6వ వార్డులో తెలుగుదేశం పార్టీ సూపర్ 6 పథకాలపై కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయం 6 గంటల నుంచే పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవడంతో పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో పెరిగిన ధరలు, చార్జీలు, దోపిడి, అక్రమ కేసులు గురించి నాగేశ్వరరావు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే, మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా, పథకాలు ప్రవేశపెట్టి, చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతారని హామీ ఇచ్చారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతులకు ఆర్థిక సహాయం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం పథకాలను అంకెలతో వివరిస్తూ నాగేశ్వరరావు షూరిటీ బాండ్లను అందజేశారు. జగన్మోహన్ రెడ్డి చేతకాని పరిపాలనలో రాష్ట్రం సర్వనాశనమైన సంగతిని స్థానికులకు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, వార్డు నాయకులు షేక్ మున్నా, షేక్ మియాజాన్, షేక్ ఫిరోజ్, షేక్ దావూద్ బాషా, సయ్యద్ సమద్, షేక్ ఆరిఫ్, షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ అహ్మద్, షేక్ రియాజ్, షేక్ సలీం, సయ్యద్ మీరామోహిద్దీన్, సయ్యద్ హుస్సేన్ షేక్ హుస్సేన్, షేక్ కలీమా, చల్లా హరిబాబు రాష్ట్ర, నియోజకవర్గం స్థాయి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బూచేపల్లి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి మేరుగ







చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా నియమితులైన రాష్ట్ర సామాజిక సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున గురువారం చీమకుర్తిలోని బూచేపల్లి గృహంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలశారు. దీంతో రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జునను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి ఘనంగా సన్మానించి పూల బొకేను అందజేశారు. నూతనంగా నియమితులైన సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున అసెంబ్లీ ఎన్నికలకు సహాయ సహకారాలు అందించాలని బూచేపల్లి కుటుంబాన్ని, మరియు వైఎస్సార్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండలపార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ నాయకులు త దితరులు ఉన్నారు.

## విద్యతోనే భవిష్యత్తు

దొనకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థులు బాగా చదివితే మంచి భవిష్యత్తుతో పాటు దేశం ముందంజలో ఉంటుందని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి స్టడీ మెటీరియల్ పంపిణీలో భాగంగా దొనకొండలోని జిల్లాపరిషత్ పాఠశాలలో గురువారం మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలో



విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావలన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, అయిలూరి శ్రీనివాసరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి, ఆనంద్, గఫర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం విజయోత్సవ సభలో ఎంఎం కొండ య్య

చీరాల, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం చౌడవరంలో గురువారం నిర్వహించిన యువగళం విజయోత్సవ సభకు చీరాల నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య హజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదిన విజయనగరంలో జిల్లా భోగాపురం నియోజకవర్గం నెల్లిమర గ్రామంలో యువగళం ముగింపు విజయోత్సవ సభ



నిర్వహిస్తున్నామన్నారు. ఈ విజయోత్సవ సభ విజయవంతంగా నిర్వహించేందుకు గాను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చౌడవరం నియోజకవర్గ బాధ్యతలు ఎంఎం కొండయ్యకు అప్పగించినట్లు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యువగళం విజయోత్సవం సభను విజయవంతం చేయాలని ఆహ్వానించారు.






# పార్టీ గెలుపే మన లక్ష్యం

ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బూత్ స్ధాయిలో ఓటర్ల లిస్టును పరిశీలన చేయాలి

'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' బాండ్స్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలి

20న యువగళం ముగింపు 'ఎన్నికల శంఖారావం' సభకు తరలిరావాలి

ఒంగోలు నియోజకవర్గ టిడిపి విస్తృత స్ధాయి సమావేశంలో దామచర్ల పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి టిడిపి కార్యాలయంలో ఒంగోలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. భవిష్యత్తు కార్యచరణ ఎజెండాపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ముగింపు సభ ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నాం నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం పోలేపల్లిలో యువగళం పాదయాత్ర ముగింపు. ఎన్నికల శంఖారావం సభ ఉన్నందున, ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు హాజరై ఎన్నికల శంఖారావంను విజయవంతం చేయాలని సూచించారు. అందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గ నుండి ఇంచార్జి ఆధ్వర్యంలో 500 మంది నాయకులు, కార్యకర్తలు వచ్చేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి పంచాయతీ లోని సమస్యలను పరిష్కరించుటకు నారా చంద్రబాబు నాయుడు 'గ్రామ వికాస పత్రం' కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని వివరించారు. వైసిపి ప్రభుత్వంలో సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు. పంచాయతీలలో వున్నా కొంచెం నిధులు కూడా ప్రభుత్వం తీసుకొని పంచాయితీలలో నిధులు కాజేశారు. కాబట్టి ప్రతి పంచాయతీలో వున్నా సమస్యలను ముఖ్యనాయకులు అందరూ చర్చించుకొని, సమస్యలు వాటికి కావలసిన నిధులు పూర్తిగా మీకు ఇచ్చిన గ్రామ వికాస పత్రంలో వ్రాసుకొని పార్టీ కార్యాలయంలో ఇవ్వల్సిందిగా సూచించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పూర్తి చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలియజేశారు. సెమీ క్రిస్మస్ వేడుకలు ఈనెల 22వ తేదీన ఉదయం అంబెద్కర్ భవన్‌లో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బాబుషూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ బాండ్స్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఓట్లు చేర్పుల, తీసివేతలు గురించి ప్రతి ఒక్క బూత్ ఇంచార్జి కూడా లిస్ట్ పరిశీలించ వల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవీ సుబ్బారావు, కొఠారి నాగేశ్వరావు, పాదిలి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, కొల్లిపల్లి సురేష్, మాలంపాటి కృష్ణ, బండారు మదన్, పోలవరపు వెంకట రామయ్య, ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, నల్లమోతు గంగాధర్, పి. వెంకటేశ్వర్‌రెడ్డి, గ్యానం సుబ్బారావు, దాచర్ల రావణయ్య, రావుల పద్మజ, కే. కుసుమకుమారి, ఆర్ల వెంకట రత్నం, షైక్ హాజీమునిషా, నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- పూర్తిస్ధాయిలో విద్యార్ధులను సన్నద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్ధులను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ విద్యా సంస్ధలైన ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలు, హైస్కూల్ కం జూనియర్ కాలేజీలు, కె.జి.బి.వి. జూనియర్ కాలేజీలు, సాంఘిక సంక్షేమ జూనియర్ కాలేజీలు, గిరిజన సంక్షేమ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్తో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1 నుంచి జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో విద్యార్ధులు మెరుగైన ఫలితాలు సాధించడానికి సిద్ధంచేసిన 60రోజుల ప్రత్యేక ప్రణాళికను అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ ప్రణాళికను అన్ని కళాశాలలు సక్రమంగా అమలు చేస్తున్నాయో లేదో పర్యవేక్షించడానికి కమాండ్ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కచ్చితంగా ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి కళాశాల 80 శాతం ఉత్తీర్ణత కచ్చితంగా సాధించాలని, లేనిపక్షంలో అటువంటి కళాశాలల ప్రిన్సిపాల్, బోధనా సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం అండర్ - 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున ఖోఖో, చపక్ చత్రా, బేస్బాల్ క్రీడలలో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, ఇంటర్మీడియట్ డి.ఐ. ఈ.ఓ. శ్రీనివాసరావు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి ఆదినారాయణ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి ఎన్ఆర్ఐ గరికపాటి వెంకట్

అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్ధం

మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో కండువా కప్పి సాదర స్వాగతం

గరికపాటి రాకతో దర్శి నియోజకవర్గ జనసేనలో కొత్త జోష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ :దర్శి నియోకవర్గానికి చెందిన ఎన్ఆర్ఐ గరికపాటి వెంకట్ జనసేన తీర్ధం పుచ్చుకున్నారు. గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. గరికపాటి జీవిత నేపథ్యం పరిశీలిస్తే...గరికపాటి ఫౌండేషన్ ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం జేసీబీలని విరాళంగా ఇచ్చారు. ఎంతో మంది పేద విద్యార్ధుల చదువుకు గరికపాటి ఫౌండషన్ సాయం చేస్తోంది.

ఈ సంస్థ స్కూల్ ఫీజులతో పాటు, పుస్తకాలు, వసతికి అవసరమైన మొత్తాన్ని అందిస్తుండటంతో ఆర్ధిక స్థోమత లేని ఎంతో మంది స్టూడెంట్స్ చదువులు సాఫీగా సాగుతున్నాయి. నందమూరి బసవ తారక ట్రస్ట్ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సాయం చేస్తోంది గరికపాటి చారిటబుల్ ట్రస్ట్. అవసరంలో ఉన్న వారికి విద్య, వైద్యం అందిస్తున్నా, ప్రజలకు ఇంకా సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి ప్రవేశించాలని భావిస్తున్నారు గరికపాటి వెంకట్. ఇటు ఆయన చేసిన, చేస్తోన్న సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువయ్యారు. ప్రజాధరణ పొందిన గరికపాటి వెంకట్ జనసేనలోకి రావడంతో దర్శి నియోజకవర్గ జనసైనికుల్లో కొత్త జోష్ వచ్చింది.

# శ్రీహరిహరక్షేత్రంలో వైభవంగా గోవింద కళాశాభిషేకాల వేడుక

విశేష పూజలలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు దంపతులు

వేలాదిగా తరలి వచ్చిన భక్తజన సందోహంతో తరించిన హరిహర క్షేత్రం

గోవింద నామస్మరణతో వైకుంఠం తలపించిన శ్రీ హరిహర క్షేత్రం





చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరిహర క్షేత్రంలో ఏటా ఆనవాయితీగా చీమకుర్తి గోవింద భక్తజన బృందం గోవింద కళాశాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చీమకుర్తి ఇసుకవాగు కృష్ణ మందిరం నుంచి మహిళలు కళశాల్లో పవిత్రమైన గంగా జలంతో శ్రీ హరిహర క్షేత్రంలో వరకు ప్రదర్శనగా తరలివచ్చారు. గోవింద భక్తజన బృందం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీమకుర్తికి చెందిన మహిళా భక్తులు, చిన్నారులు, గోవింద స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ కుటుంబ సభ్యులు క్షేత్రంలో వేంచేసి స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు వెంకట హరి కుమారా చార్యులు, వెంకటేశ్వరాచార్యులు, టీటీడీ వేద పండితులు ఆధ్వర్యంలో ప్రాతఃకాలంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉభయదాతలు ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి దిగ్విజయంగా నిర్వహించారు. తదుపరి మహిళలు తెచ్చిన కళశాలతో స్వామి వారికి అభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అనంతరం స్వామి వారికి ఏడాదికి ఒక్కసారి నిర్వహించే చందన అలంకరణ నిర్వహించారు. చందన అలంకరణతో శ్రీవారి దివ్య దర్శనం తిలకించిన భక్తులు గోవిందా గోవిందా నామాలు జపిస్తూ భక్తి పారవశ్యంతో పరవశించారు. ఆలయ అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ, హరికృష్ణశర్మ, కృష్ణశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

**వైభవంగా నగరోత్సవం..** గోవింద భక్త బృందం అధ్వర్యంలో సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రం నుంచి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి 19వ నగరోత్సవం కమనీయంగా సాగింది. 516 కలశాలతో ఊరేగింపుగా హరి హర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కలిశా అభిషేకమ, సుదర్శన హెూమము వైభవంగా జరిగినవి. గోవింద నామాలతో స్వాములు శ్రీవారిని చీమకుర్తి నగర వీధుల్లో నగరోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, గోవింద స్వామి భక్తిపాటలతో చీమకుర్తి నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు జ్యోతుల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎంపిపి శంకుస్థాపన

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః బూదవాడ సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం చీమకుర్తి మండల పరిషత్ నిధులు రూ.47 లక్షలతో



మర్రిచెట్లపాలెంలో నిర్మిస్తున్న సైడ్ కాలువల నిర్మాణానికి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలను ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయటం జరుగుతుందని, చీమకుర్తి మండ లాన్ని ఆదర్శమండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ జనరాజుపల్లి మరియమ్మ సామ్యూల్, పంచాయతీ కార్యదర్శి పి.శంకర్, డి. వెంకటరెడ్డి, ముvva మాలకొండయ్య, ఏలూరు సురేష్, అత్యాల కౌశిక్, వైఎస్సార్‌పార్టీ నాయకులు, గృహసారదులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్‌బాబును గెలిపించుకుంటాం

**–ప్రజా సంఘాల నాయకులు**

**–అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సభ**

చీరాల, మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యత స్వీకరించిన వరికూటి అశోక్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజా సంఘాల నాయకులు హామి ఇచ్చారు. స్థానిక జంజనం కాంప్లెక్స్‌లో గురువారం రాత్రి అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంగుల జాన్ చిరంజీవి అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా



వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వరికూటి అమృతపాణికి వైసీపీ ఎంపీ పదవిని, అశోక్‌బాబుకు వేమూరు నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం ఆనంద దాయకమని అన్నారు. అనంతరం డాక్టర్ వరికూటి అమృతపాణి మాట్లాడుతూ మా కుటుంబం పార్టీకి చేసిన సేవలను గుర్తించి మా తమ్ముడు వరికూటి అశోక్‌బాబుకు వేమూరు నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యత అప్పగించడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చుండూరు వాసు, గుమ్మడి యేసురత్నం, నక్కా పౌలస్, దామర్ల శ్రీకృష్ణ, గోసాల ఆశీర్వాదం, షేక్ కబీర్, ఎంపి రత్నకుమార్ తదితర ప్రజా సంఘాల నాయకులు, అమృతపాణి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ దీక్షాపరులకు బిక్షవసతి అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ చేసి దీక్షలు చేపట్టిన స్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖులు సంగిశెట్టి మధు, రమాదేవి దంపతులు గురువారం భోజన వితరణ



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ,భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన బిక్షదాతలను పీఠం గురుస్వాములు స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# గెలుపు మాదే

## - టిడిపి శ్రేణుల ధీమా

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ నుండి రెండుసార్లు మెజార్టీతో గెలుపొందిన రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అధిష్టానం కొండేపి నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించడంతో ఎర్రగొండ పాలెం నియోజకవర్గంలో గెలుపు తమదేనంటున్న నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఆనందం వ్యక్తం చేశారు. అందుకు కారణం సామాజికపరంగా రాజకీయపరంగా ఆర్థికపరంగా రాజకీయాల్లో అనుభవం పరంగా ఆరితేరిన మంత్రిడాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండేపిలో పోటీ చేసేందుకు అధిష్టానం ఆదేశించడం వల్ల ఇక్కడ గత మూడు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమిపాలైన విషయం పాటకలకు విధితమే. అధికారం లేక నియోజకవర్గంలో ఎమ్మెల్యేను కూడా గెలిపించు కోలేక పోవడంతో ఈ 2024 ఎన్నికల్లో నైనా తామంతా ఒకే మాటపై తెలుగుదేశం విజయానికి కృషి చేసి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగురువేయాలని త్రిపురాంతకం మండల తెలుగుదేశం నాయకులు మండలంలోని గ్రామా నాయకులతో వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయం సాధించాలని కోరుకుంటున్నారు మంత్రి సురేష్ అన్ని విధాలుగా బలమైన వ్యక్తి కాబట్టి ఓడించ లేరని అందరూ భావిస్తున్నారు. ఈ తరుణంలో ఆయన కొండేపి వెళ్ల డంతో తెలుగుదేశం నేతలకు విజయం సాధిస్తామని ఓ బల మైన నమ్మకంతో అడుగులు వేస్తున్నారు ఈ విషయంలో నియోజకవర్గ జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి నాయకత్వం దృష్టిసారించి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం తరపున పోటీ చేసే వ్యక్తి అన్ని విధాలుగా బలవంతుడిని రం గంలో దింపితే విజయం గట్టిగా విశ్వసిస్తున్నారు. మంత్రితో ఇప్పుడు దాకా సన్నిహితంగా ఉన్న కొందరు మంత్రి కొండేపి వెళ్ళటంతో గతంలో వైకాపా పార్టీ విజయాన్ని కృషి చేసినట్లు ఈసారి త్రిపురాంతకం మండలంలో కృషి చేసే విధంగా లేనట్లుగా కనిపిస్తున్నది. ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ సక్రమంగా పావులు కదిపి ఐదు మండలాల్లో గ్రామస్థాయిలోని బూతుల నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ గెలుపు కోసం అభ్యర్థి గెలుపు కోసం గట్టిగా కృషి చేస్తే ఎర్రగొండపాలెం సీటు తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఆనంద ఉత్సాహాలతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ విడుదల చేయాలి

**- దళితనేత నీలం నాగేంద్రరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో రిలీఫ్ ఫండ్స్ జగన్ ప్రభుత్వం రిలీజ్ చేయాలని దళిత కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలో నాగేంద్రం డిమాండ్ చేశారు. కందుకూరు డిఎస్పి ని ఎస్సీ ఎస్టీ



కేసులపై చర్చించడానికి కందుకూరు వచ్చిన నీలం నాగేంద్ర కందుకూర్ లోని విలేకరులతో మాట్లాడారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న దళితుల సంక్షేమ పథకాలు 27 రద్దు చేసిన జగన్ ప్రభుత్వం ఓట్లు వేసిన పాపానికి జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అలాగే అందరికీ ఇంగ్లీష్ మీడియం విద్య అంటూ ఎస్సీ ఎస్టీలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కీమును పథకాన్ని రద్దు చేసిన ద్రోణాచార్యుడు జగనన్నారు. కేంద్ర ప్రభుత్వం 50శాతం నిధులు తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బాధితులకు ఇచ్చే ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ కు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది అన్నారు. సంవత్సరం కాలంగా ఎస్సీ ఎస్టీ హత్యలు జరిగిన, హత్యాచారాలు జరిగిన తక్షణమే ఇవ్వవలసిన రిలీఫ్ జిల్లా కలెక్టర్లు ఇవ్వటం లేదన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా ట్రెజరీ నుండి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లులు ఎప్పటికప్పుడు పడే పరిస్థితి నుండి ఇప్పుడు నేరుగా జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ రిలీఫ్లకు బటన్ నొక్కి విధానాన్ని జగన్ ప్రవేశపెట్టాడన్నారు. ప్రభుత్వ సలహాదారులకు ఓట్ల కోసం డైరెక్టర్లకు కులాల కార్పొరేషన్ల చైర్మన్లకు, డైరెక్టర్లకు కోట్లాది రూపాయలు పందారం చేస్తున్న జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రిలీఫ్ మాత్రం ఇవ్వడం లేదన్నారు. తక్షణమే ఎస్సీ ఎస్టీ రిలీఫ్ పండు 60 కోట్లు 26 జిల్లాలకు కలిపి విడుదల చేయాలని జిల్లా కలెక్టర్లు రిలీఫ్ కోసం సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ అమరావతికి లెటర్ పెట్టిన స్పందన లేదన్నారు. సామాజిక న్యాయమంటూ, దళితుల మేనమామనంటూ, దళితులకు జగన్ ప్రభుత్వం సెటగోపం పెట్టిందని దళితనేత నేలం నాగేంద్రరావు జగన్ దళిత ఆర్థిక సంక్షేమ వ్యతిరేకతపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో దళితనేత పాలేటి కోటేశ్వరరావు, దారా అంజయ్య, కాకుమాను రవి తదితరులున్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానం వేలంపాటల ఆదాయం రూ.54,81,500లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో దుకాణాల నిర్వహణకు నిర్వహించిన వివిధ వస్తువులు పోగు చేసుకునేందుకు నిర్వహించిన వేలంపాటల ద్వారా ఆదాయం 54,81,500 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి తెలిపారు. గురువారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో 01-02-2024 నుండి 31-01-2025 వరకు అనగా సంవత్సరం వరకు దేవస్థానం ఆవరణలో వివిధరకాల దుకాణాలు



వస్తువుకు సేకరణకు వేలంపాటలు నిర్వహించగా గతసంవత్సరం కంటే 8,22,800 రూపాయలు అదనంగా వచ్చినట్లు ఇఓ తెలిపారు. వీటిలో కొబ్బరికాయలు అమ్ముకునుటకు 8,05,000 కొబ్బరిచిప్పలు పోగుచేసుకొనుటకు 3,77,000 ఫ్యాన్సీవస్తువులు అమ్ముకునుటకు 5,07,000 పూలుపండ్లు అమ్ముకునుటకు 77,000 గాజులు అమ్ముకునుటకు 2,51,000 పడిబియ్యంవస్తువులు పోగుచేసుకొనుటకు 1,10,000 తలనీలాలు పోగుచేసుకునేందుకు 18,25,000 చిల్లరసరుకులు అమ్ముకునేందుకు 2,00,000 పలాహారశాల నడుపుకునేందుకు 3,15,000 కూల్ డ్రింక్స్ అమ్మకునుటకు 1,95,000 గ్యాస్ పొయ్యిల నిర్వాహణకు 3,40,000 వాహనపార్కింగ్ రుసుం వసూలుకు 4,70,000 పాదరక్షలు భద్రపరచుటకు 9,500 రూపాయలకు వేలంపాటలో పాడుకున్నట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు, దేవస్థానం సిబ్బంది, పాటదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేది

## మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల

పొదిలి ,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంకు వస్తేనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో నిర్వహించిన బాబు సూర్యుడి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కందులకు గ్రామ ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. మహిళలు తిలకం దిద్ది హారతులు ఇచ్చారు. నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూ స్, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

### – మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్ చార్జి కందుల



నారాయణరెడ్డి కోరారు.బుధవారం మండలంలోని నాగరాజుకుంట, గరిమెనిపెంట గ్రామాల్లో ఆయన బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు,బూత్‌కమిటి సభ్యులు కలిసి పనిచేయాలని చెప్పారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని వెంకటేశ్వరరెడ్డి,సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య,మండల కన్వినర్ మోరబోయిన బాబురావుయాదవ్,తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## జూనియర్,సీనియర్ విద్యార్థులు పరస్పరం సహకరించుకోవాలి

పొదిలి,మేజర్‌న్యూస్: జూనియర్,సీనియర్ విద్యార్థులు పరస్పరం సహకరించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బెల్లంకొండ కళాశాలల డైరెక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు.గురువారం మండలంలోని



కంబాలపాడు బెల్లంకొండ కళాశాలలో నిర్వహించిన ఫార్మసి విద్యార్థుల ప్రసర్స్ సభలో ఆమె మాట్లాడారు.కళాశాలలో చేరిన జూనియర్ విద్యార్థులను ప్రేమించడం సీనియర్ విద్యార్థుల కర్తవ్యమని చెప్పారు.ప్రషర్ విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు ప్రేమ చూపాలని కోరారు.జూనియర్,సీనియర్ విద్యార్థులు పరస్పరం సహకరించుకుంటూ విధ్యలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీపార్మసి ప్రిన్సిపల్ నారపుశెట్టి నాయుడు,కళాశాల ప్రొపెసర్లు తోట శ్రీనివాసులు,షేక్ మెహరాజ్,జ్యోతి ప్రియ,షేక్ హామిదా,క్లర్క్ పి అబ్దుల్లా,విద్యార్థులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభి వృద్ధి సంస్థ అధికారి ఇమ్మాజిరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వైఏ మహిళా డిగ్రీ కళాశాలలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టైలరింగ్, హెల్పర్ ఎలక్ట్రీ షీయన్ కోర్సులకు సంబంధించి మూడు నెలల ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నామని స్కిల్ హబ్ కో–ఆర్డి నేటర్ మేకల హారిక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి ఆపై అర్హత కల్గిన నిరుద్యోగ యువతీ, యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, ఆసక్తి కల్గిన వారు 7981443777 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## తల్లీ బిడ్డల ప్రాణాలను కాపాడిన పోలీసులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఆత్మహత్య చేసుకునేందుకు ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన తల్లిని ఈపూరుపాలెం పోలీసులు కాపాడారు. ఈ సంఘటన గురువారం వాడరేవు సముద్ర తీరం వద్ద ఉదయం 11 గంటలకు చోటుచేసుకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక



వైకుంఠపురంకు చెందిన గుగ్గిలం పావని తన ఇద్దరు పిల్లలు అయిన ఏడు సంవత్సరాల వయస్సు కల్గిన లక్ష్మిత్, ఐదు సంవత్సరాల వయస్సు కల్గిన శర్విత్ సాయిలు ఆత్మహత్య చేసుకునేందుకు వాడరేవు సముద్ర తీరానికి వచ్చారు. పిల్లలతో కలిసి సముద్రంలోకి వెళుతున్న మహిళపై అనుమానం వచ్చిన పోలీసులు అడ్డుకుని ప్రశ్నించారు. కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చారని గుర్తించిన పోలీసులు మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై జనార్థన్ తల్లీ పిల్లలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### - యంఇఓ కొండారెడ్డి

దొనకొండ, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు విధులు పట్ల భాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల రెండవ విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోయమడుగుల, పిల్లిపల్లి, వెంకటాయచెరువు, చినకొటాలపల్లి పాఠశాలలను ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా చినకొటాలపల్లి పాఠశాలలో ఇటీవల డిప్యుటేషన్ మీద ఉపాధ్యాయురాలిని నియమించగా ఎటువంటి ముందస్తు సెలవు మంజూరు కాకుండా విధులకు గైర్హాజరైన విషయాన్ని గమనించి విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు అదేవిధంగా సదరు ఉపాధ్యాయురాలు సోమవారం నుండి పాఠశాలకు రావడం లేదని కుకింగ్ నిర్వాహకురాలు, డిజిపేట సీఆర్పి యంఇఓ దృష్టికి తీసుకురావడంతో తగుచర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారికి



తెలిపినట్లు యంఇఓ అన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యతగా రుచికరంగా వంట చేయాలని అదేవిధంగా పాఠశాల శానిటరీ వర్కర్లను ఉపయోగించుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోండి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో సకాలంలో వర్షాలు లేక పంటలు కోల్పోయిన రైతులను అరకొర ఉన్న పైర్లు కూడ తుపాను కారణంగా పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని టీడీపీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ డిమాండ్ చేశారు. బాబు కోసం భావితరాల భవిష్యత్తు కోసం సురేష్ చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం మండలంలోని రుద్రసముద్రం మల్లంపేట రామా పురం కోచర్లకోట



బసిరెడ్డిపల్లె గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఆర్థిక సాయం క్రింద ఇరవై వేల రూపాయలు ప్రతి సంవత్సరం అందించి వారికి చేయుతనందించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీపై అందించాల్సిన ఏ ఒక్క పథకం సరిగ్గా అందడం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పటినుంది పాలన మరచి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపునేని వెంకటస్వామి, శాసనాల వీరబ్రహ్మం, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను స్వాధీన పరచుకున్న అధికారులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ సిబ్బంది స్వాధిన పరుచుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు అంగన్వాడీ కేంద్రాలు స్వాధిన



పరుచుకొనిఎంపీడీఓ నరసింహులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను అధికారులు స్వాధీనపరచుకున్నారు. పౌష్టికాహారం లోపంతో చిన్నారులు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. గత రెండురోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్లు నిరవధిక సమ్మెలోకి దిగినది విధితమే. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లక్ష్మీదేవి, ఏపియం పిచ్చయ్య, పంచాయితీ కార్యదర్శి కాళంగి శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, వెంకటరెడ్డి, రాధ, రవి పాల్గొన్నారు.

## 28 మంది లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్, సిలిండర్ పంపిణీ

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన భారత సంకల్పయాత్ర కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ మద్దిరాల మమత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో28 మంది లబ్ధిదారులకు నిర్మల ఇండెన్ గ్యాస్ పోప్రైటర్ బాలాజీ చేతులు మీదగా గ్యాస్ పంపిణి చేశారు.





## సచివాలయ సిబ్బందికి అంగన్వాడీ కేంద్రాల బాధ్యతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది సమ్మెచేస్తున్న దృష్ట్యా పిల్లలకు లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు గురువారం మండలంలో సచివాలయం సిబ్బందికి అంగన్వాడీ కేంద్రాల నిర్వాహణ భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలను తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, యంపిడిఓ రామచంద్రరావు అధికారులు ఐసిడిఎస్ సూపరవైజర్ దేవకృపావరం సమక్షంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారం నిల్వలు రికార్డులు పరిశీలించి నమోదుచేసుకుని సచివాలయం సిబ్బందికి నిర్వహణ భాద్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి సుందరరామయ్య, సిఎస్ పురం పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్, సచివాలయం2 కార్యదర్శి వాణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసిన మర్రిపూడి ఎంపిపి వాకా



మర్రిపూడి,మేజర్‌న్యూస్: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను గురువారం మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి మార్కాపురంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కొండపి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జిగా నియమితులైన సంధ ర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అం దించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బోదా రమణారెడ్డి,మాచేపల్లి నాగయ్య,భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ సీఎంగా వైయస్ జగన్మోహనరెడ్డే వస్తారు

చీరాల, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల ఆర్ధిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు మళ్ళీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డే వస్తారని పట్టణ–2 వైసీపీ అధ్యక్షుడు గుంటూరు మాధవరావు ధీమా వ్యక్తం చేశారు. జగనన్నే ఎందుకు కావాలంటే



అనే కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక వీరరాఘవపేట సచివాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుంటూరు మాధవరావు మాట్లాడుతూ జగనన్న సీఎంగా వచ్చిన నాటి నుంచి పేద ప్రజల కుటుంబాలలో ఆర్థిక భారం తగ్గిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్‌బాబు, మామిడాల రాములు, తోకల అనిల్, గోలి రవి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వాలంటరీలు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగస్తులు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె కారణంగా ప్రభుత్వము ఆలోచించి పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు తీవ్ర అసౌకర్యానికి గురవకుండా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై. రామకృష్ణయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని 37 అంగన్వాడి కేంద్రాలలో సచివాలయ ఉద్యోగులు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూతపడిన అంగన్వాడి కేంద్రాలను సచివాలయ ఉద్యోగస్తులు తెరిచారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వెల్ఫేర్ సెక్రటరీలు, మహిళా సంరక్షకురాలు, ఆరోగ్య సంరక్షకురాలు, శానిటేషన్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సురేష్‌కు యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఇవ్వాలి

## - మండల నాయకులు రాజీనామాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా మరల మంత్రి డాక్టర్ సురేష్‌కే అధిష్టానం టికెట్ ఇవ్వాలని త్రిపురాంతకం మండల నాయకులు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చి యాదవ్, త్రిపురాంతకం ఎర్రగొండపాలెం ముస్లిం మైనార్టీ నాయకులు తమ నాయకుడిని మార్చినందుకు ఎంతో బాధగా ఉందంటూ తిరిగి ఎర్రగొండపాలెం టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీ గెలిపించి అధిష్టానానికి అప్పచెబుతామని పార్టీ మండల నాయకులు కార్యకర్తలు రాజీనామాలు చేసి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.





# గనుల్లో ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించాలి

## - గ్రానైట్ క్వారీలలో కొనసాగుతున్న భద్రతా వారోత్సవాలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: గనుల్లో ప్రమాదాలు జరగకుండా యజమానులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని మైనింగ్ అండ్ సేఫ్టీ అధికారులు సూచించారు. గురువారం టీమ్ సభ్యులను రెండు బృందాలుగా ఏర్పాటు చేసి మారం యంకారెడ్డి గ్రానైట్, లక్ష్మీ గ్రానైట్, హనుమాన్ ఎక్స్ పోర్ట్ గ్రానైట్ క్వారీలలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా క్వారీలలో కార్మికులు, మేనేజర్ల సమక్షంలో జెండా ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. సేఫ్టీ అధికారులు క్వారీలలో రికార్డులు, పనిచేసే యంత్రాలు, కార్మికులు పనిచేసే ప్రదేశాలను పరిశీలించారు. గనులలో పనిచేసేటప్పుడు ప్రమాదాలు నివారించడంతోపాటు పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. క్వారీల్లో భద్రత మెరుగుపడటానికి, ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకోవాలన్నారు. ఈ తనిఖీలలో టీం సభ్యులు సురేష్ బాబు, లీలారామ్, బ్రహ్మారెడ్డి,మునియ్య, కె.శివశంకర్ రెడ్డి, రామకృష్ణ, నాగావలి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఎక్సపోర్ట్స్ మెనేజర్ పాపసాని సురేష్, పోర్ మ్యాన్ రామయ్య, నరహరి రామయ్య, క్వారీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలకు పెద్ద పీట

## - ఎమెల్యే మద్దిశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఎమెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ అన్నారు. పట్టణంలోని పుట్ట బజారుకు చెందిన షేక్ మస్తాన్ బీకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 80వేల రూపాయలు చెక్కును ఎమెల్యే గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సేవలను జగనన్న విస్తరించారాని ఎమెల్యే అన్నారు. మండలం లోని వెంకటచలం పల్లిలోని నీలంపాటి అమ్మ వారి దేవాలయం నకు ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ 25వేల రూపాయలు నగదును నిర్వాహకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# 16 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

## - రూ.14,210 నగదు స్వాధీనం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని నందనమారెళ్ల, చల్లగిరిగల గ్రామాల్లో పేకాట ఆడుతున్న 16 మందిని అదుపులోకి తీసుకొని వారివద్ద 14,210 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కె మాధవరావు తెలిపారు. మండలంలోని నందనమారెళ్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమచారంతో 10 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 10,240 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే చల్లగిరిగల గ్రామంలో 6 మందిని అదుపు లోకి తీసుకొని వారివద్ద 3,970 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిని కనిగిరి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై మాధవరావు తెలిపారు.



# నియోజకవర్గాల్లో సమన్వయకర్తలను నియమించాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోనే అన్ని నియోజకవర్గాల్లో ఇన్చార్జులను నియమించాలని రావు సుబ్రహ్మణ్యం ఆదేశించారు. ఈ మేరకు బాపట్ల జిల్లాలో నవతరం పార్టీ అన్నీ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో అభ్యర్దులను పొటికి ఉంచుతామని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ప్రకటించారు.చిలకలూరి పేట నవతరం పార్టీ కార్యాలయం నుండి బాపట్ల జిల్లా అధ్యక్షులు నలమాల తిరుపతిరావు కు ఫోన్లో వేమూరు, రేపల్లె బాపట్ల, అద్దంకి చీరాల, సంతనూతలపాడు నియోజకవర్గాల ఇన్చార్జిలతో నియామకం చేపట్టాలన్నారు. పర్చూరు ఇన్చార్జిగా గోనుగుంట్ల వెంకట సుబ్బారావు ఉన్నారని చెప్పారు.మిగిలిన నియోజకవర్గంలో త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామన్నారు.



# ది గ్రోవ్ కాఫీ అండ్ ఆర్గానిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి

## - ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన నిర్వాహకులు శివశంకర్‌రెడ్డి

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: మండలంలోని చినారికట్ల జంక్షన్‌లో ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణంలో ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మీరెడ్డి కుమారుడు ఉడుముల శివశంకరరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ది గ్రోవ్ కాఫీ అండ్ ఆర్గానిక్ సెంటర్‌ను బుధవారం మార్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ది గ్రోవ్ కాఫీ అండ్ ఆర్గానిక్ సెంటర్‌లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి నిర్వాహకులు శివశంకర్‌రెడ్డి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కాఫీ,ఆర్గానిక్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు శివశంకర్‌రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షులు,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి,కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి,వైకాపా రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,పొదిలి మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు,మాజీ జడ్పిటిసి మెట్టు వెంకటరెడ్డి,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణయాదవ్,ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మీరెడ్డి,చినారికట్ల మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,జిల్లా వైకాపా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,రాష్ట్ర రెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి,బోణం పిచ్చిరెడ్డి,రాష్ట్ర రైతు సంఘం నాయకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,సర్పంచ్ అంబవరపు నారాయణరెడ్డి,న్యాయవాదులు గుద్దేటి సుబ్బారావు,ఎస్ఎం బాష,షేక్ షబ్బీర్,ధర్నాసి రామారావు, రమణకిశోర్,సొసైటి అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన జనసేన

పొన్నలూరు, మేజర్‌న్యూస్: పొన్నలూరు మండలంలో అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని జనసేన నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినబత్తిని రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడ శశిభూషణ్, పొన్నలూరు మండల నాయకులు కాకాని ఆంజనేయులు, వీరమహిళలు పాల్గొని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి ఈరోజు మద్దతు తెలియజేశారు. అవసరమైతే అంగన్వాడీల వర్కర్స్ కోసం నిరాహార దీక్ష చేయటానికి కూడా సిద్ధంగా ఉన్నామని జనసేన నాయకులు తెలియజేశారు.



# నేడు బస్సు షెల్టర్ ప్రారంభం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరులో పొట్టి శ్రీరాములు బస్సు షెల్టర్‌ను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ప్రారంభిస్తారని మండల ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు పులికొండ శ్రీనివాసరావు తెలిపారు. ముండ్లమూరులో శుక్రవారం 10గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్య వైశ్య మహిళా సంఘము అధ్యక్షరాలు శిద్దా లక్ష్మి పద్మావతి, ఎపి ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, తిరుమల, తిరుపతి పాలక మండలి సభ్యు లు, శిద్దా సుదీర్, జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు రావూరి కాశీ రంగా జనార్దన్ రావు, జిల్లా ఆర్య వైశ్య సంఘము నాయకులు పాల్గొం టారని అన్నారు. మండలంలోని ఆర్య వైశ్యులు పాల్గొనాలని కోరారు.

# ఉత్తమ రైతుగా నవులూరి సురేంద్ర మోహన్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాజమండ్రిలో సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉత్తమ రైతులను ఎంపిక చేసి మండలంలోని విట్లాపురం గ్రామ వాస్తవ్యులు రైతు నాయకులు నవులూరి సురేంద్రమోహన్ రావుకి పొగాకు బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్, సిటిఆర్ఐ డైరెక్టర్ మాగంటి శేషు మాధవ్, అసిస్టెంట్ జనరల్ డైరెక్టర్ డీకే యాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# అంగన్వాడీల మానవహారం

## - తాహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఐసిడిఎస్ ఆఫీసు వద్ద ప్రత్యేక శిభిరం ఏర్పాటు చేసి నిరవధిక సమ్మెను అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్నారు. 3వ రోజు దరిశిలో అంగన్ వాడీ కార్య కర్తలు, అయాలు అన్ని ప్రధాన రహదారులలో ప్రదర్శన చేసి, గడియార స్థంభం సెంటర్ వద్ద మానవ హారం నిర్వహించారు. తాహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సెంటర్స్ తాళాలు పగులకొట్టడాన్ని నిరసన తెలపి తాహశీల్ధార్ వెంకటేశ్వరరావు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ గత నాలుగు న్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అంగన్ వాడీలకు అమలు చేయాలని అడిగిన పట్టించుకోక పోవడంతోనే సెంటర్లు మూసివేసి సమ్మె చేయవలసి వస్తుందని దినికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. దరిశి పట్టణం, గ్రామాలలో తాహశీల్ధార్ ఉత్వరులతో వీఆర్వోలు, సచివాలయ కానిస్టేబుల్, వెల్ఫేర్ అసిస్టెంట్ అధ్వర్యంలో పలుగు, సుత్తులతో సెంటర్ తాళాలు పగల కొడుతున్నారని ఇది అత్యంత దుర్మార్గం అని, ప్రభుత్వానికి సిగ్గుచేటని, అంగన్ వాడీలపై బ్మహ్రస్రం ప్రయోగించడాన్ని, ప్రజా సంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాలు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అన్ని ఖండించి, న్యాయమైన





పోరాటానికి మద్దత్తు ప్రకటించాలని ఆయన కోరారు. బొబ్బిలి శాసన సభ్యులు తెగ బలిసి అంగన్ వాడీలు సమ్మె చేస్తున్నారని మాట్లాడటం వైసిపి నాయకుల దివాళ కోరు తనానికి నిదర్శనం అని నోటిని అధుపులో పెట్టుకోని మాట్లాడటం ముందు నేర్చుకోవాలని హితవుపలికారు. యు.టీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి అంగన్‌వాడీల సమ్మెకు మద్దత్తు తెలిపి మాట్లాడుతూ ఉద్యోగులకు 62 సంవత్సరాల సర్వీసుని పెంచి అంగన్ వాడీలకు 60 ఏళ్ళకు రిటైర్ మెంటు చేయడం ఏమిటని, బెనిఫింట్స్ కూడా ఇవ్వకుండా ఇంటికి పంపడం వలన దిక్కులేని వారిగా బ్రతక వలసి వస్తుందని, టీఎ, డిఎలు కూడా ప్రభుత్వం ఇవ్వక పోవడాన్ని అన్యాయం అని సమ్మెకు సంపూర్ణంగా సహాకారం అంధిస్తామని ఆయన అన్నారు. ఫ్రాజెక్టు నాయకురాళ్ళు అచ్చమాంబ, అజిత, తిరపతమ్మ, లక్ష్మి, ఫాతిమా, బాలమ్మ, పార్వతి, విజయవాణి, అనితకుమారి, పద్మావతి, ప్రశాంతి, నాగమణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

## - మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి





మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలి అని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఈ నెల 21వ తేదీ నుండి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మార్కాపురం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట మార్కాపురం పట్టణం మార్కాపురం మండలం, తర్లుపాడు మండలాలకు చెందిన అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మద్దతు ప్రకటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమని ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం అబద్దపు వాగ్దానాలతో అంగన్వాడీల ఓట్లు దండుకొని ఇప్పుడు వారిని రోడ్డున పడవేయటం ఎంతవరకు సమంజసం అని తక్షణమే అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందె నాసరయ్య, ఖాసీం, సిపిఎం నాయకులు సోమయ్య, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టంగుటూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గత నాలుగు రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లు సాధన కొరకై ధర్నా నిర్వహిస్తున్నారు. గురువారం అంగన్వాడీ కార్యకర్తల ధర్నాకు మద్దతుగా టిడిపి, జనసేన నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ



సందర్భంగా మాజీ ఎంపీపీ చదలవాటు చంద్రశేఖర్, మండల టిడిపి అధ్యక్షులు కే విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా వారి ఆందోళన పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలుకు రావాల్సిన కనీస వేతనాలు అయినా 26000 వేల రూపాయలు చెల్లించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలాగా ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు రావాల్సిన టిఏ లు, వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో జనసేన మండల శాఖ అధ్యక్షులు కే.రాంబాబు, సిఐటియు నాయకులు టి.రాము, వి.మోజెస్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తల మహిళ నాయకురాళ్లు, టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నుండి ట్రంకు రోడ్డు నాలుగు కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు.

# తుఫాను బాధిత రైతులకు న్యాయం జరగాలి



అద్దంకి, మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫా ను వల్ల పంట నష్టపో యిన రైతులకు న్యాయం జరగాలని తుఫాను పర్య వేక్షణ పరిశీలన కమిటీ సభ్యులు అన్నారు. అద్దంకి, సంతనూతలపాడు, చీరాలలో తుఫాను కారణంగా నష్టపో యిన పంటలను వారు గురువారం పరిశీలించారు. అద్దంకి కాకాని పాలానికి చెందిన పొగాకు రైతును పరామర్శించి దెబ్బతిన్న పొగాకును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే ఒక్క అధికారి కూడా కనిపించడం లేదని రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వానికి రైతుల కన్నీరు శాపంగా మారుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు షమీన్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీతో పాటు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన ప్రతి రైతుకు 50 వేల నుండి లక్షల్లో నష్టం సంభవించిందనీ అన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు అంచనాల తయారుచేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడక స్వాములు, సుబ్బారావు, రైతులు బెజవాడ రామారావు, శ్రీనివాసరావు, నర్రా సుధాకర్, మల్లాది వాసు, మల్లికార్జున తో పాటు నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్న త్రిమూర్తులు ఉన్నారు.

# రానున్న ఎన్నికలకు అందరూ సన్నద్ధం కావాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: 2024 ఎన్నికలకు అందరూ సన్నద్ధం కావాలని భాజపా స్టేట్ జనరల్ సెక్రెటరీ దయాకర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు గురువారం ఉదయం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాలేషా బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్టేట్ జనరల్ సెక్రెటరీ దయాకర్ రెడ్డి,



జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జిల్లా ఇన్చార్జి పులి వెంకట కృష్ణారెడ్డి మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ మండవ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన వారు మండల కమిటీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్ర కమిటీల గురించి ప్రతి ఒక్కరిని విచారించి వారి పనితీరు గురించి సమీక్షించారు. అనంతరం అద్దంకి పట్టణ ప్రముఖులు నాగసూరి సుబ్బారావు నరేంద్ర మోడీ పథకాలకు రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అనుసరిస్తున్న విధానాలను ఆకర్షితులై పార్టీలో చేరారు. అతనితోపాటు అద్దంకి, బల్లికురవ మరియు సంతమా గులూరు మండలాల్లోని మరికొందరు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ హెూదాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆవుల వెంకటేశ్వర్లు బాధ్యతలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆవుల వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీసెల్ 2 సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన భీమా నాయక్ ఒంగోలు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతానని అసాంఘిక కార్యకలాపాలు సాగనివ్వనని తెలియజేశారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మౌనం వీడాలి

## ఉద్యోగుల హక్కులకై ఐక్యంగా పోరాడాలి

### ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఐక్యం కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను పిలుపునిచ్చారు. గురువారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లాడారు. ఉద్యోగస్తులకు రావాల్సిన బకాయిల గురించి ప్రభుత్వంతో చర్చలు జరపాలని, ఉద్యోగ సంఘల నాయకులు, ప్రభుత్వానికి బయపడి మౌనంగా ఉంటే ఉద్యోగుల హక్కులు ఎలా సాధిస్తామన్నారు. ఏ.పి.లోని ఉద్యోగ సంఘాలు ఐక్యంగా కలసి ప్రభుత్వ పెద్దలను కలసి ఉద్యోగస్తులకు రావలసిన బకాయిల గురించి చర్చించి ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి ఉద్యోగులకు రావాల్సిన బకాయిల విడుదలకు కృషిచేయాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వారి ఆశలకు అనుగుణంగా ఉద్యోగ సంఘాలు పనిచేయాలని అప్పుడే సంఘాలపై సంఘ నాయకులపై ఉద్యోగులకు నమ్మకం ఉంటుందని ఈ పత్రికా ముకంగా విజయభాను ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులను కోరారు.

# కనిగిరి ఏఎంసీ చైర్మన్‌గా సాల్మన్ రాజు నియామకం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కనిగిరి పట్టణానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది సాల్మన్ రాజును నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు, మాదిగలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనను ఏఎంసీ చైర్మన్‌గా నియమించేందుకు సహకరించిన శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. శాసనసభ్యుల కోసం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తానని అన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రమోషన్ మీద ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావుని రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ ఘన సన్మానం చేయడం జరిగింది. డాక్టర్ షేక్ గౌస్ మాట్లాడుతూ తాను చదువుకున్న గురువుకి సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. తన గురువు శ్రీనివాసరావు పనిచేసిన అనేక పాఠశాలలో అభివృద్ధి పథంలో నడిపించారని ఇమ్మడి చెరువు కూడా పాఠశాలను కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో తీర్చిదిద్దారని విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు తీసుకునిరావాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తల సమ్మె

కనిగిరి, మేజర్‌న్యూస్: సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ గురువారం కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిల్చొని నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మె గురువారానికి మూడవ రోజుకు చేరుకుంది. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్స్‌ని మెయిన్ సెంటర్స్‌గా అప్గ్రేడ్ చేయాలని, మినీ అంగన్వాడీ వర్కర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, మనోరంజిత, రజిని, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందాలి

**రాష్ట్ర రైతాంగానికి జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి**

**కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య డిమాండ్**




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను జాతీయ విపత్తుగా గుర్తించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు మండలాలను పారదర్శకంగా గుర్తించాలని, మీ చాంగ్ తుఫానుతో నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపక్క కరువు తాండవిస్తూ, మరొక తుఫాన్‌తో రైతాంగం నష్టపోతుంటే ముఖ్యమంత్రి జగన్‌కు ఇవేవీ పట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలను నమ్మించడమే లక్ష్యంగా పెద్ద పెద్ద హామీలను ప్రజలకు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన అసలు స్వరూపాన్ని బహిర్గతం చేశారన్నారు. రైతాంగానికి భరోసా కల్పించలేని రైతు భరోసా కేంద్రాలు ఎందుకని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను కాదు ప్రజలంతా జగన్ స్థానం మార్చాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ జగన్ తన ఆర్థిక బలాన్ని, అంగ బలాన్ని అనవసరమైన విషయాలలో ప్రదర్శిస్తున్నారన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కట్టించలేని, అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసానికి కారణమైన, పులిచింతల ప్రాజెక్టు మరమ్మతులు చేయించని ఇటువంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి రమేష్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమరెడ్డి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ యాసిన్,కొత్తకోట వెంకటేశ్వర్లు, ఎస్‌డి సర్దార్,గద్దల బాల కోటయ్య, గద్దల రవి,ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ టాన్య జీవితం ఆదర్శనీయం : డాక్టర్ ఎన్.ఉదయిని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా వైద్యురాలు డాక్టర్ టాన్య 82వ జయంతి సందర్భంగా గురువారం బేతున్ నర్సింగ్ హెూమ్‌లో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 100 మంది పైగా మహిళలకు వివిధ రకాల పరీక్షలు స్క్రీనింగ్ టెస్టులు వైద్య సేవలు అందించారు. ముందుగా జరిగిన టాన్యా జయంతి సభలో డాక్టర్ ఉదయిని మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన జబ్బుల పట్ల అవగాహన కలిగిస్తూ, అనేక టెస్టులు నిర్వహించి వైద్య సలహాలు, మందులు ఇవ్వటం జరుగుతున్నదని తెలిపారు. మహిళా ఉద్యమ నేతగా ప్రకాశం జిల్లా ఐద్వా నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. అలాగే ప్రజా వైద్యురాలిగా టాన్య జిల్లాలో ప్రజలకు విశేష సేవలు అందించారని ఆమె స్ఫూర్తితోనే ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని, ప్రమాదకరమైన వ్యాధులు సోకకుండా ముందస్తుగానే ప్రజలకు అవగాహన కలిగించాలనేది టాన్య ప్రధాన ఉద్దేశం అని, అందుకే ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. టాన్యా చిత్రపటానికి డాక్టర్ టి.పురుషోత్తమరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎన్ఆర్ క్యాన్సర్ వైద్యశాలకు చెందిన డాక్టర్ రమణారెడ్డి మహిళలకు క్యాన్సర్స్ సోకే పరిస్థితులు, వ్యాధి సోకినవారు తీసుకోవలసిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ డాక్టర్ టాన్య తల్లిదండ్రులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని ఆ క్రమంలో వారు అనేక నిర్బంధాలకు, అజ్ఞాతవాసాలు, అరెస్టులు, జైళ్ళకు గురయ్యారని తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి. స్వాతి, డాక్టర్. కృష్ణకుమారి, డాక్టర్. కళ్యాణి, తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాల్లు యన్.మాలతి ఏ.సీతామాలక్ష్మి, ఎస్. కె.నాగూర్, కే.రాజేశ్వరి, బి. రాజ్యలక్ష్మి టి.రమణమ్మ, బి.పద్మ, ఎ. రమణమ్మ, కె.విజయలక్ష్మి, జె. ప్రసన్న, పి. రజని, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుంది: ఎమ్మెల్యే



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: రామలింగాపురం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతూ ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక లబ్ధి వివరాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామలింగాపురం గ్రామంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల వైసీపీ నాయకులు, పంచాయతీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్, రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల వైసీపీ ముఖ్య నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, నాగూర్ యాదవ్, దేవ సహాయం, ఎలుక నారాయణ యాదవ్, వెంకట్రామయ్య, గంజి రవీంద్ర రెడ్డి, రామలింగాపురం వైసిపి నాయకులు సర్పంచ్ గజ్జల నాగేశ్వరరావు, నాగిరెడ్డి, గజ్జల నాగేశ్వర్ రెడ్డి, హుస్సేన్ పురం ఎంపిటిసి దేవ్ రెడ్డి జనార్దన్ రెడ్డి, ముక్కు గోపాల్‌రెడ్డి, వాలంటీర్స్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పై కార్యక్రమానికి వెలిగండ్ల మండల వైయస్ఆర్సీపీ అసమ్మతి వర్గయులైన జడ్పీటీసీ గుంటక తిరుపత రెడ్డి, ఎంపీపీ రమణ మహాలక్ష్మమ్మ, సచివాలయ జెఎస్ కన్వీనర్ పొల్ల సుబ్రహ్మణ్యం, వెలిగండ్ల సర్పంచ్ సురేష్‌బాబు, మండలంలోని కొంతమంది ఎంపీటీసీలు సర్పంచులు గైర్హాజరయ్యారు.

# అవినీతిపై ప్రశ్నిస్తే సంబంధిత అధికారులు స్పందించాలి

**అధికార పార్టీ వ్యక్తులకు ఉలికిపాటెందుకో !**

**రూ.60లక్షల స్వాహా నిజం కాదా**

**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో రూ.60లక్షల అవినీతి జరిగిందని భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశ్నిస్తే, దానికి సంబంధించిన అధికారులు స్పందించాలి గాని,సంబంధంలేని వైసీపీ నాయకులు భుజాలు తడుముకోవడం చూస్తే గుమ్మడికాయల దొంగ సామెత గుర్తొస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తల సమక్షం లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ భట్టి ప్రోలు పరిధిలోని సాగునీటి కాలువైన వెల్లటూరు ఛానల్ మరమ్మత్తులు విషయం మూడు బిట్లుగా పెట్టి,పైనుంచి కిందకు,కింద నుంచి పైకి పనులు చేసినట్లు రికార్డులు చూపిస్తూ,అదేవిధంగా కనగాల, భట్టిప్రోలు మురుగు కాలువలను అదేవిధంగా చూపిస్తూ,లక్షల్లో గోల్మాల్ చేయటం జరిగిందని ఆరోపించడం, జీర్ణించుకోలేని అధికార పార్టీ వ్యక్తులు ప్రెస్ మీట్ లు పెట్టి ఎవరికి తోచిన విధంగా వారు ప్రసంగాలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. జరిగిన అవినీతిపై మాపార్టీ నాయకులు ప్రశ్నిస్తే, అధికారులు ఎంక్వయిరీ చేస్తారు. ఎంక్వయిరీలో నిగ్గు తేలుస్తారు.అది కూడా తెలియని వైసీపీ నాయకులను ఏమనుకోవాలో అర్థం కావటం లేదని ఆనందబాబు ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. గత నాలుగున్నర సంవత్సరాలలో భట్టిప్రోలు గ్రామంలో చాలా అవినీతి జరిగిందని,త్వరలో ఆవివరాలు కూడా ప్రజలకు తెలియపరుస్తామని ఆనందబాబు మండిపడ్డారు. అవినీతిని సమర్థించుకోవడం అంటే తప్పు చేసినట్లేనని,అధికారం ఉంది కదా అని విర్రవీగితే మూడు నెలల అనంతరం దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, అధికారులు,పోలీసులు కలసి అధికార పార్టీకి ఊడిగం చేయొద్దని, వాస్తవాలు తెలుసుకొని న్యాయబద్ధంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆనందబాబు అధికారులను ద్దేశించి హితవు పలికారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు, నియోజక వర్గ నాయకులు బట్టు మల్లికార్జునరావు, సయ్యద్ సిరాజుద్దీన్, మండల మాజీ వైస్ ఎంపీపీలు యడ్లజయశీలరావు, కనపర్తి సుందర్రావు, మాజీ మండలపార్టీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,రాయన ప్రసాదరావు,డొక్కు శ్రీనివాసరావు, లంకోజి మల్లేశ్వర రావు,ఆదిన బసవ పున్నయ్య, ఇంతియాజ్,యార్లగడ్డ పాండు రంగారావు, శంషుద్దీన్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలి




**కనీస వేతనం 26,000 ఇవ్వాలి**

**కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండారెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండా రెడ్డి డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్, సెలవులు కోరుతూ కలెక్టరేట్ వద్ద ఆశావర్కర్స్ 36గంటల ధర్నాను చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆశ వర్కర్లపై పని వారం పెరిగిందన్నారు. 24 గంటలు పని చాకిరి చేస్తున్నారు. సిబ్బంది చేయాల్సిన అనేక పనులను బెదిరించి వేధించి ఆశాలతో చేయిస్తున్నారు. మొబైల్ వర్క్ ట్రైనింగ్ ఇవ్వకుండా 14 రకాల యాప్ల ద్వారా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్ రాక ఫోన్లు పనిచేయకపోయినా ఆశ వర్కర్‌ని బాధ్యులు చేస్తూ నిందిస్తున్నారు. సెల్ ఫోన్లు పనిచేయకపోతే సంత ఫోన్లు కొని పని చేయాలని లేకుంటే ఉద్యోగాలు నుండి తొలగిస్తామని బెదిరింపులు నిత్యపతమయ్యాయి. ఆన్లైన్ వర్క్ తో పాటు 26 రకాల రికార్డ్ ఒకే పనిని ఎన్నిసార్లు చేస్తారని చేయిస్తారని అన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు వై. సిద్దయ్య మాట్లాడుతూ ఆశా వర్కులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ సెలవలతో పాటు మెడికల్ లీవ్స్ వేతనంతో కూడిన వెటర్నటీ లీవులు ఇవ్వాలని విధి నిర్వహణలో అభ్యంతరంగా ప్రాణాలు పోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఏ కారణంతో ఆశ వర్కర్ మరణించిన 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాకే రిటైర్మెంట్ చేయాలని రిటైర్మెంట్ చేసే సందర్భంలో ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ ధర్నాలో ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కల్పన, ఏఐటియుసీ రాష్ట్ర నాయకులు ఈశ్వరయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల రమ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబు, సిఐటియు జిల్లా నాయకులు బంకా సుబ్బారావు మాల్యాద్రి తదితరులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ జిల్లా నాయకులు అనూష, అరుంధతి, అరుణ, విజయ కొండమ్మ,శ్రాంతమ్మ, మరియమ్మ, లక్ష్మి, రాజమణి, నూర్జహాన్, సుశీల, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం నిర్వహణపై అలసత్వం వహిస్తే చర్యలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్యంపై అలసత్వం వహిస్తే ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణ ప్రజలు ఫిర్యాదు మేరకు గురువారం పట్టణంలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పర్యటించారు.వార్డులో మురికి నీరు నిల్వ చేరి దుర్వాసన వస్తుందని అలాగే చెత్త చేదారంతో కంపుకొడుతు ఇబ్బంది పడుతున్నామని పలుమార్లు మున్సిపాలిటీ సచివాలయం శానిటేషన్ అధికారులకు తెలియ జేసిన పట్టించుకోకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తెలియజేశారు. వెంటనే శానిటేషన్ సిబ్బందిని పిలిపించి అపరిశుభ్ర మైన ప్రాంతాన్ని మున్సిపల్ కార్మికులచే పరిశుభ్రంగా చేయించమని మున్సిపల్, సచివాలయం శానిటేషన్ అధికారులకు సూచించారు. వార్డులోని పరిసరాలు మురికి నీరుతో నిల్వ ఉంటే ఆ ప్రాంతంలో దోమలుకు ఆవాసంగా మారి విష జ్వరాలు భారీన పడే అవకాశం ఉందని అన్నారు. వార్డులో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అపరిశుభ్రమైన ప్రాంతాన్ని పరిశుభ్రం చేయాలనీ ఆదేశించారు. సచివాలయం సిబ్బంది ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను విచారించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి కీర్తి ప్రతిష్టతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాస్మిన్ ఆజాద్, సచివాలయ శానిటరీ సెక్రటరీ లోకేష్, మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ నది ఒడ్డున నివాశితులకు నిత్యవసరాలు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ నది ఒడ్డున నివసించే వలసదార్ల మధ్య దేవుని పరిచర్య ఘనంగా జరిగింది. వారికి క్రీస్తు ప్రేమను గురించి చెప్పిన అనంతరం జీవియస్ జీపియస్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాజ్ విమల్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమలో పాస్టర్ జడా జాన్, ప్రసన్న, గంగవరపు సందీప్, జెన్నెపోగు అనంత విద్యాసాగర్,టి.జాన్ ఎడిసన్‌లు తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి



జె పంగులూరు, మేజర్‌న్యూస్: రామకూరు గ్రామంలో అశోద నిరీక్షణరావు (లేటు) శ్రీమతి సత్యవతి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై నూతన వధూవరులు అశోక్, మౌనిక'లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో బొల్లి నేని రామారావు మాతృమూర్తి సీతారావమ్మ నిర్యాణము నకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సంతమా గులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో సంతమా గులూరు మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు కాసిపోగు వీరబ్రహ్మం కుమారుడు వీరాంజనేయలు బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వీరాంజనేయులు మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. దొండపాటి గాలెయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకోగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు.



అదేవిధంగా పరిమి మార్తమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇందిరమ్మ కాలనీలో జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 61వ రోజు జనచైతన్య యాత్ర ఒంగోలులోని 9వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో పర్యటించింది. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక యువత మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే మాకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం యువతను అభివృద్ధి పరిచిన పాపాన పోలేదన్నారు. యువతను ఓటు బ్యాంక్ గాని చూశారని కానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యువతే రాష్ట్ర అభివృద్ధికీ కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు చెన్ను నరేష్,ఉంగరాల వాసు, సాయి, రవీంద్ర, తాటిపత్రి జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారుడు అరెస్టు



పొదిలి, మేజర్‌న్యూస్ : జిల్లా జాయింట్ డైరెక్టర్ కె. నాగేశ్వరరావు ఆఫ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆదేశాలు మేరకు ఒంగోలు ఎన్ఫో ర్స్మెంట్ సూపరింటెం డెంట్ ఎం.సుదీర్‌బాబు ఆఫ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పర్యవేక్షణలో గురువారం పొదిలి సెబ్ ఎస్ఐ పి. రాజేంద్రప్రసాద్ వారి సిబ్బంది కలిసి పొదిలి పట్టణం పరిధిలో గంజాయి అమ్మకాలపై నిఘా పెట్టారు. పొల రమేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి కిలో 650 గ్రాముల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. అతని కోర్టు ద్వారా రిమాండ్‌కు పంపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ హసిమ్ కానిస్టేబుల్స్ చలపతి, వెంకట్రావు, కోటేశ్వరరావు, గురవయ్య, పున్నమ్మ పాల్గొన్నారు.






# పదవి ఆశ లేదు ... సేవ కోసమే వచ్చా

కష్టకాలంలో పనిచేసిన వారికి సహకారం - 175 స్థానాల్లో టిడిపి గెలుపు ఖాయం

వైసీపీని గద్దె దింపేందుకు పవన్ కళ్యాణ్ టిడిపికి మద్దతు

ఓట్లను తొలగించే ప్రభుత్వాన్ని సాగనంపుదాం - ఏపీలో మొదటి గెలిచేది టిడిపి సీటు కనిగిరి

ఇంటింటికి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ

టిడిపిలోని వచ్చేవారికి స్వాగతిద్దాం - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్ : ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానే తప్ప పదవి కోసం పాకులాడటం లేదని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నియోజకవర్గ టిడిపి, జనసేన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తాను ఆశతో వచ్చిన వాడిని కాదని ఆశయంతో వచ్చానని ఊపిరి ఉన్నంతవరకు ప్రజలతో ఉంటానన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

కష్టకాలంలో ఎవరు పనిచేశారో తన దగ్గర పూర్తి సమగ్ర సమాచారం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో 175కు 175 సీట్లు టిడిపి కైవసం చేసుకుంది చేసుకోవడం ఖాయం అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత రాజకీయాలను చూసి వైసిపిని బంగాళాఖాతంలో కలిపేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు అన్నారు. రాష్ట్రంలో మొదటగా గెలిచే సీటు కనిగిరి అని ప్రతి కార్యకర్త ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. 90 రోజులలో ఎన్నికలలు రాబోతున్నాయని ఓట్లను తొలగించే వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగ నంపేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చేవారిని స్వాగతిస్తామన్నారు. మన ఊరు మన ఉగ్ర, బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కి గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో గడపగడపకు తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి ఎలమందలి రహీముల్లా, ఇత్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, పువ్వాడి రామారావు, పందిటి హరీష్, మార్నేని రామకృష్ణ, పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి తిరుపతమ్మ,బొల్లా మహాలక్ష్మమ్మ, కరణం అరుణ, తిరివీది చంద్రశేఖర్, దేవరపు మాలాద్రి, వేమూరి రామయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బొమ్మినేని వెంగయ్య, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, షేక్ సందాని, బేరి పుల్లారెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, శ్యామలకాశిరెడ్డి,మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, మద్దిశెట్టి రమాదేవి, దయండే శివశంకర్, ఆరెకొండ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

## బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రం బాపట్ల పట్టణం తహసిల్దార్ కార్యాలయం పక్కన, మున్సిపల్ హైస్కూల్ వెనుక ఐసీడిఎస్ కార్యాలయం ఎదుట చేస్తున్న అంగన్వాడీల డిమాండ్ల నిరసన కార్యక్రమంకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన శివన్నారాయణ మాట్లాడుతూ సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, భీమా అమలు చెయ్యాలన్నారు.హత్యకి గురైన హనుమాయమ్మ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. నష్టపరిహారం చెల్లించాలన్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తున్నప్పటికీ ఆయాకు ఇచ్చే జీతమే ఇస్తున్నారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటివి అమలుచేయాలని నాలుగేళ్లుగా అంగన్వాడీ ఉద్యోగులు కోరుతున్నా జగన్ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. పాల బకాయిలు కోట్లలో ఉన్నాయి టీఏ బిల్లులు ఇవ్వడంలేదు. ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు రావాల్సి ఉన్నా పట్టించుకోవడంలేదు. కేంద్రాల పర్యవేక్షణ పేరుతో వివిధ కమిటీలు, రాజకీయ నాయకులు అంగన్వాడీ సిబ్బందిని వేధిస్తూ అవమానాలకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, ప్రముఖ న్యాయవాది కత్తి లక్ష్మీ, కర్లపాలెం జనసేన నాయకుడు చిలకలు సురేంద్ర,జనసేన సైనికులు, కార్యాకర్తలు, సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం అందించాలి

## జిల్లా పర్యటించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు జి.దేవి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు జి.దేవి 13, 14వ తేదీల్లో జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో అనేక తనిఖీలు చేపట్టడానికి ముండ్లమూరు, మద్దిపాడు, తాళ్లూరు, ఒంగోలు మండలాల్లో పర్యటించారు. రెండు రోజుల్లో 8 ప్రభుత్వ పాఠశాలలు, మూడు రేషన్ షాపులు, మూడు మొబైల్ రేషన్ వాహనాలు, రెండు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను, ఎస్సీ హాస్టల్ ఒకటి, బీసీ హాస్టల్ ఒకటి, ఎస్టీ హాస్టల్ ఒకటి, మండల స్థాయి స్టాక్ పాయింట్ ఒకటి సందర్శించారు. మొబైల్ వాహనాల ద్వారా ప్రభుత్వ రేషన్ పంపిణీ, వివిధ విద్యార్థి వసతి గృహాల్లో ఆహారం అందించే విధానాలు పాటించవలసిన భద్రత, వివిధ స్కూళ్లలో మధ్యాహ్న భోజన నాణ్యత, విధానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బాలింతలు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం కులంకశంగా తనిఖీ చేశారు. తనిఖీలలో వెల్లడైన వివిధ లోపాలపైన ప్రియ తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారు లకు సూచించారు. అవసరమైన దగ్గర మార్పులు సూచించారు. అధికారులు ఇచ్చిన సమాచారాన్ని మాత్రమే సేకరించకుండా ప్రత్యక్షంగా విద్యార్థులతో రహస్యంగా మాట్లాడి వివిధ లోపు పూర్తి అంశాలను అవగాహన చేసుకుని వాటిని సరి చేయడానికి సూచనలు ఇచ్చారు. రెండు రోజుల పర్యటనలో వారు గమనించిన అంశాలపై కలెక్టర్



కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అందరి పనితీరు బాగున్నప్పటికీ లోపాలను సవరించుకొని మరింత బాగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ పర్యటనల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ సమన్వ యకర్తగా వ్యవహరించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్, జిల్లా విద్యాశాఖ అధికారి, సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి, మాతా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య అధికారి, జిల్లా తూనికల కొలతల అధికారులు, జిల్లా ఆహార భద్రతాధికారి పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయానికి నిధులు కేటాయించాలి: జగదీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంకు నిధులు కేటాయించడంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సన్నబియ్యాన్ని అమలు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఒంగోలులోని జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం క్యాంపు కార్యాలయం గేటుకు వినతి పత్రం అందజేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల ఎక్కువ మంది సంక్షేమ హాస్టల్ నందు వుంటూ తమ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని అక్కడ వారి పరిస్థితి దయనీయంగా వుందని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సన్న బియ్యం అమలు చేసే విధంగా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమకారుణ్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కార్తీక్, నగర అధ్యక్షుడు కరుణాకర్, నగర ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ చందు అశోక్, సతీష్ రాము పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై అక్రమ కేసులు దారుణం

## టిడిపి అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తాం

## సమ్మెకు మద్దతు తెలిపిన దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: టిడిపి అధికారంలోకి వస్తే న్యాయమైన అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఒంగోలు నగరంలోని ఐసీడిఎస్ కార్యాలయం నందు అంగనవాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు దామచర్ల మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ చిన్నారులను ఆరోగ్యవంతంగా, మంచి పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తరమైన బాధ్యత నిర్వర్తిస్తున్న అంగన్వాడీలపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరం అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు తెలుగుదేశం పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అంగనవాడి విభాగల అధ్యక్షులు ఉప్పలపాటి నాగేంద్రమ్మ, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, పి. వెంకటేశ్వరెడ్డి, పి.హగీయ్యరాజు, గడ్డం ఆదినారాయణ,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.